ANDHRA BHOOMI

SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఉదయం ★ ★ Regd. A-369.

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానికంగా	పోస్టుద్వారా	విమానం ద్వారా
సంవత్సరానికి	రు.28–00	28–00	35–20
అర్ధ సంవత్సరానికిరు.	12–00	15–00	18–60
మూడు నెలలకు రు.	6–25	8–00	9–80

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్యాజుయల్ 99 అం॥ వరకు కాలం అం॥ 1కి	4–00
కంట్రాక్టు 100 అం॥ 12 నెలలకు ,,	8–00
కంపెనీలు లెండర్లు కోర్టు నోటీసులు ,,	6–00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు ,,	4–00

సంపుటి 4 : సంచిక 81 * సికిందరాబాద్ 26-12-1963 గురువారం * 4 పేజీలు : 7 నయా పైసలు

నాల్గవ ప్రణాళిక రచనకు ప్రాధాన్యక్రమం: టి. టి. కె. సూచనలు

ఆదాయాభివృద్ధి, సాంఘికన్యాయ సాధన తొలిలక్ష్యాలు

లోగడ అనుసరించిన మౌలికవిధానాలలో దోషమేమీ లేదని వివరణ

బొంబాయి, డిసెంబర్ 25 (పి టి ఐ)

ఆదాయాభివృద్ధికి దోహదం చేసే పథకాలకు ప్రాధాన్యం. ఆర్థిక వ్యవస్థలోని అన్ని ముఖ్యరంగాలలో సమన్వీకృత అభివృద్ధి సాధన, సమాజంపై పారిశ్రామికాభివృద్ధి ప్రభావం పట్ల అధికశ్రద్ధ ఈ మూడు నాల్గవ ప్రణాళికకు ప్రాతిపదిక అంశాలుగా ఉండగలవని ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడిక్కడ అన్నారు.

ప్రభుత్వం, ఆర్థికవేత్తలు కూడా నాల్గవ ప్రణాళికను గురించి ఆలోచించవలసిన సమయం వచ్చిందని అంటూ శ్రీ కృష్ణమాచారి ఇది వరకటి మూడు ప్రణాళికల విషయంలో మనం అనుసరించిన విధానం, పద్ధతులు మౌలికంగా పరిణామం చేసేవని తమ అభిప్రాయమని చెప్పారు నిరాశ నిస్పృహలు ప్రకటించడానికి గాని, కృషిని మందగింపజేయడానికి గాని ఎత్త మాత్రం ఆస్కారం లేదని కూడా అన్నారు.

భారత ఆర్థిక సంఘం, భారతీయ వ్యవసాయార్థిక శాస్త్ర సంఘం, భారతీయ కార్మికార్థిక వ్యవహారాల సంఘం ఉమ్మడి వార్షిక మహాసభలను ప్రారంభిస్తూ శ్రీ కృష్ణమాచారి పై విధంగా అన్నారు.

ప్రణాళికలో కొన్ని తరుగులు, లోపాలు ఉన్నమాట నిజమేనని ఆయన అంగీకరించారు. వాటిని పరిష్కరించి నాల్గవ ప్రణాళికను రూపొందించడంలో దృష్టిలో ఉంచుకొనవలసిన విధానసంబంధమైన, ఆచరణసంబంధమైన పెక్కు మార్పులను ఆయన సూచించారు,

అని ఈ విధంగా ఉన్నాయి.

(1) ప్రణాళిక ఆదాయాభివృద్ధికి ప్రాధాన్యం కలదిగా (వినియోగప్రాధాన్యం కాదు) ఉండాలి. అందులో పెట్టుబడికి అత్యంతముఖ్యమైన స్థానముండాలి

(2) ఇదివరకు పెట్టిన, ఇప్పుడు పెడుతున్న పెట్టుబడులను స్థిరీకరించుకోవడం, వాటినుండి తగు పరిమాణంలో ఉత్పత్తిని రాబట్టడంలో ఎదురయే సమస్యలపట్ల నాల్గవ ప్రణాళిక అరంభదశలో అధికశ్రద్ధ నివ్వాలి

ఆర్థిక వ్యవస్థను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పరచే కృషిని ప్రస్తావిస్తూ, ఈ విషయంలో సాంఘిక ప్రభావాలను కొంతవరకూ విస్మరించడం జరిగినదనీ ఈ లోపాన్ని సవరించవలసిన తరుణమిదేనని శ్రీ కృష్ణమాచారి అన్నారు ఈ ప్రణాళికలో ఆర్థికవేత్తకు ఇంత వరకూ ఎట్టి సంబంధం ఉన్నదో భవిష్యత్తులో సాంఘికశాస్త్రవేత్తకు కూడా అంత ప్రాధాన్యత ఉంటుంది. సాంఘిక వ్యాయం సమతలను సాధించాలనే ముఖ్యమైన ఆశయాలను సిద్ధింప చేసుకొనే నిమిత్తం ఇంతవరకూ ఉన్నమార్గాలపైనే కాక నాల్గవ ప్రణాళికలో మరికొన్ని మానవ మార్గాలపై కూడా ఆధారపడాలని ఆయన అన్నారు.

ఎగుమతి దిగుమతులు

ఎగుమతుల అభివృద్ధి దిగుమతుల స్థానే అందుబాటులోని వస్తువుల వాడకం అనే ఈ రెండు విషయాలలో ఇతరకూ వనరులను బహుళ పెక్కు వాటిపై వినియోగించారని గడ్డు ఫలితాలను పాదించడానికి కృషిని కేంద్రీకరించాలని శ్రీకృష్ణమాచారి అన్నారు.

దిగుమతుల స్థానే అందుబాటులోని వస్తువుల వాడకం విషయం ప్రస్తావిస్తూ స్వయం సమృద్ధిని సంపూర్ణంగా సాధించలేదనీ నిర్ణీత పరిశ్రమలపై మన కృషిని కేంద్రీకరించే అవకాశాలను వినియోగించుకోవడానికి నేడు అధిక ప్రాధాన్యమియాలనీ ఆయన అన్నారు. ఈక్రమంలో కొన్ని వస్తువులను దిగుమతి చేసుకోవలసి వచ్చినప్పటికీ వాడక వస్తువుల దిగుమతి స్థానే అందుబాటులోఉన్న వస్తువులను ఉపయోగించుకోవడం ద్వారా మొత్తంపై దిగుమతులను తగ్గించడానికి దీని వల్ల వీలవుతుంది. పరిశ్రమలకు వలసిన పరికరాలనూ, విడిభాగాలనూ దేశంలో ఉత్పత్తి చేయడాన్ని ప్రోత్సహించడంవల్ల చివరకు ఉత్పత్తుల ధర అధికమవుతున్నదనీ, తద్వారా హానికరంగా పరిణమిస్తున్నదనీ ఆయన అన్నారు, పరోక్ష వస్తువులను ఎంతవరకు దిగుమతి చేసుకోవాలనే విషయాన్ని దేశంలోని ఉత్పత్తికి సంబంధించిన ఆదాయ, వ్యయాలను ఆధారంగా తీసుకొని నిర్ణయించాలని ఆయన అన్నారు.

విదేశీ మార్కెట్లలో ఎక్కువగిరాకీ, అనుకూలమైన ధర ఉన్న వస్తువులను ఎగుమతి చేయడానికి మనవనరులను

(మిగతా 2వ పేజీలో)

వారంరోజుల పెరోల్‌పై అన్నాదురై విడుదల

మద్రాసు, డిసెంబర్ 25 (యు.యస్.ఐ.)

అల్సుతో ఉన్న తమ బంధువును చూడడానికిగాను, డి. యం. కె. నాయకుడు శ్రీ సి. యన్. అన్నాదురైను వారంరోజుల పెరోలుపై నేడు విడుదల చేసారు

అతర్వాత ఆయన కాంచీపురం వెళ్ళారు.

కాళ్ళాంగాన్ని తగుల పెట్టడానికి కుట్ర జరిగిందన్న నేరంపై శ్రీ అన్నాదురై ఆరుమాసాల కారాగార శిక్ష అనుభవిస్తున్న విషయం పాఠకులకు విదితమే.

నందలాల్ బోస్‌కు గౌరవ డాక్టరేట్

శాంతినికేతన్ డిసెంబర్ 25 (యు. ఎన్. ఐ)

ఆచార్య నందలాల్ బోస్‌కు గౌరవ డాక్టరేట్ పట్టాన్ని ఇచ్చి రవీంద్రభారతి సత్కరించింది. రవీంద్రభారతి ఛాన్సెలర్ కుమారి పద్మజానాయుడు ఆచార్య నందలాల్ బోస్ ఇంటికి వెళ్ళి పట్టాన్ని అందజేశారు.

అవినీతి నిర్మూలనకు నగర టెలిఫోన్‌శాఖలో విజిలెన్స్ ఆఫీసరు

హైదరాబాద్, డిసెంబర్ 25 (ఎయస్ యస్)

హైదరాబాద్ టెలిఫోన్ శాఖలో అవినీతి లంచగొండితనం నిర్మూలనకుగాను విజిలెన్స్ ఆఫీసరీ ను నియమించారు.

చౌ ఎన్-లై ఓరన్ రాక

టరక్, డిసెంబర్ 25

ప్రెసిడెంట్ కెన్ వెల్లాతో కలిసి సైప్రస్ ప్రధాని చౌ ఎన్-లై నేడు విమానంలో ఇక్కడికి వచ్చారు.

సర్వోదయపురిలో క్రిస్‌మస్ ప్రార్థనలు

(సర్వోదయపురి (మధ్య ప్రదేశ్) డిసెంబర్ 25 పి టి ఐ)

నేడు సర్వోదయపురిలో క్రిస్‌మస్ ప్రార్థనలు జరిపారు. క్రిస్‌మస్ విశిష్టతను గురించి ఆచార్య వినోబాభావే ప్రసంగించారు ప్రేమ స్నేహాలు క్రీస్తు సందేశములనీ ప్రజలు ప్రేమ భావన కలిగి ఉండాలనీ అయనఅన్నారు క్రీస్తు సందేశమూ మన ఉపనిషత్తులలో ఉన్న సందేశమూ ఒక్కటేననీ వీటి ద్వారానే మానవజాతి అభివృద్ధిని సాధించగలదనీ ఆచార్య భావే అన్నారు.

మద్యనిషేధం పై మహారాష్ట్ర ముఖ్య మంత్రి చేయనున్న సవరింపుల ప్రకటనను, క్రిస్‌మస్ పండుగ ఉల్లాసంగా జరుపుకొన్న దానికి బదులుగా ఈ సవరింపులను వెంటనే ప్రకటించవలసినదిగా ఒక క్రిస్టియన్ పౌరుడు చేసిన అభ్యర్థనను గురించి ప్రస్తావిస్తూ క్రిస్‌మస్ పేరుతో అటువంటి కోరిక కోరడం అనిమంచిదనిమని శ్రీ భావే అన్నారు

సైప్రస్ పరిస్థితిలో జోక్యం చేసుకోవాలి

బ్రిటన్, గ్రీక్ ప్రభుత్వాలకు టర్కీ విజ్ఞప్తి

అంకారా, డిసెంబర్ 25

సైప్రస్‌లో శాంతిస్థాపనకై బ్రిటన్, గ్రీక్ ప్రభుత్వాలు జోక్యంచేసుకోవాలని టర్కీ ప్రభుత్వం నేడు అభ్యర్థించింది.

సప్తమ నౌకాదళం కార్యరంగం విస్తరణ

ఎ. ఐ. టి. యు. సి. ఆక్షేపణ

న్యూఢిల్లీ డిసెంబర్ 25

అమెరికా సప్తమ నౌకాదళం కార్యరంగం విస్తరణ ప్రతిపాదన పట్ల అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఆక్షేపణ తెలిపింది

ప్రజా విశ్వాసం చూరగొన్న పార్టీ కాంగ్రెస్ ఒకటే

మొరార్జీ ఉద్ఘాటన

గుంటూరు, డిసెంబర్ 25

గత ఎనిమిదేళ్ళుగా కాంగ్రెస్ అధికారంలో ఉండకుండా ఉంటే పరిస్థితి మరింత మెరుగుగా ఉండేదని, అయితే, ప్రజావిశ్వాసాన్ని చూరగొన్న పార్టీ దేశంలో మరొకటి లేనందువల్ల కాంగ్రెస్ పరిపాలన నిర్వహించవలసి వచ్చిందని శ్రీ మొరార్జీ దేశాయ్ నిన్న ఇక్కడ ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ అన్నారు.

ఈజిప్టునుండి 15వేల టన్నుల బియ్యం కొనుగోలు

ఒప్పందంపై సంతకాలు

కైరో, డిసెంబర్ 25 (పి టి ఐ)

ఈజిప్టు నుండి 35వేల టన్నుల బియ్యం కొనుగోలుకు ఒప్పందంపై ఇండియా నేడు సంతకంచేసింది.

భారత ప్రభుత్వ ఆహారశాఖ డైరెక్టర్ శ్రీ హెచ్ లాల్ ఈ ఒప్పందంపై సంతకంచేసారు

పాక్ ముస్లిమ్‌లీగ్ అధ్యక్షుడుగా అయూబ్ ఎన్నిక

ఢాకా, డిసెంబర్ 24 (రాయిటర్)

పాక్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ నేడు పాకిస్తాన్ ముస్లిమ్‌లీగ్ అధ్యక్షుడుగా ఎన్నికైనారు.

మద్రాసుకు బియ్యం రవాణాపై వచ్చేనెల 15నుండి నిషేధం రద్దు

వ్యవసాయశాఖ మంత్రి శ్రీ బలరామిరెడ్డి ప్రకటన

మద్రాసు డిసెంబర్ 25 (పి టి ఐ)

కొత్త వంట మార్కెట్‌లోకి ప్రవేశించిన అనంతరం, వచ్చే నెల 16వ తేదీ నుండి మద్రాసుకు నెల్లూరు బియ్యం రవాణాపై నిషేధాన్ని రద్దు చేస్తానని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ పి బలరామిరెడ్డి నేడు ఇక్కడ వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్‌లో వరివంట గత ఏడాది కంటె ఈ సారి మెరుగుగా ఉందని ఆయన అన్నారు.

శ్రీ బలరామిరెడ్డి హైదరాబాద్ నుండి నేడు ఉదయం ఇక్కడకు వచ్చిన అనంతరం, విమానాశ్రయంలో వర్తకాధికారులతో మాట్లాడుతూ బియ్యం నిల్వల కొరతవల్ల నెల్లూరులో బియ్యం ధర విపరీతంగా పెరిగినందువల్ల మద్రాసుకు బియ్యంరవాణాను నిషేధించడం అనివార్యమైనదని అన్నారు.

ఆంధ్రశాఖ మంత్రుల సమావేశంలో పాల్గొనే నిమిత్తం శ్రీ బలరామిరెడ్డి నేడు మధ్యాహ్నం త్రివేంద్రం బయలుదేరారు.

దేశాభివృద్ధికి శాస్త్రజ్ఞుల కృషి ప్రాధాన్యం

వైద్యశాస్త్ర సదస్సులో డాక్టర్ సంపూర్ణానంద్ ప్రసంగం

జయపూర్, డిసెంబర్ 25 (యు. ఎన్. ఐ)

రాజస్థాన్ గవర్నర్ డాక్టర్ సంపూర్ణానంద్ ఇక్కడ వైద్యశాస్త్ర సదస్సులో ప్రసంగిస్తూ భారత దేశం ప్రపంచంలో సముచిత స్థానం సంపాదించాలంటే భారతీయ శాస్త్రజ్ఞులు విశేషమైన కృషిసాగించవలసి ఉంటుందన్నారు ప్రతిభ వ్యక్తులలోనే ఉంటుంది. కాని వారు చేపట్టే సాధనలలో కాదని శాస్త్రజ్ఞుడు అయిన ఒక సంస్కృత శ్లోకాన్ని ఉదహరించారు

ఆయుర్వేదమంటే కేవలం వ్యాధి చికిత్స మాత్రమేకాదని జీవన పరిరక్షణమని డాక్టర్ సంపూర్ణానంద్ అన్నారు.

మూడు రోజులపాటు కొనసాగే ఈ సదస్సు వివిధ విషయాలపై 130 పరిశోధనా వ్యాసాలపఠనం, విమర్శ జరుగుతుంది.

రాజస్థాన్ యూనివర్శిటీ వైస్ ఛాన్సెలర్ డాక్టర్ మోహన్‌సింగ్ సదస్సుకు అధ్యక్షత వహించారు.

పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్లకు అడ్వాన్సు ఇంక్రిమెంట్లపై ఉత్తరువు

హైదరాబాద్, డిసెంబర్ 25 (ఎ. యస్. యస్.)

ఎం. ఇడి. యోగ్యతగల ఉపాధ్యాయులకు వేతన స్కేలులో గరిష్ట మొత్తానికి పైగా మూడు అడ్వాన్సు ఇంక్రిమెంట్లు మంజూరు చేయనివారికి మూడు ఇంక్రిమెంట్లు ఇప్పుడు మంజూరుచేసి బకాయిలను కూడా చెల్లించాలని ఆదేశిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది.

ఎం. ఇడి. యోగ్యత గలిగిన ఉపాధ్యాయులను ప్రోత్సహించే ఉద్దేశంతో అట్టి వారికి 1955వ సంవత్సరం జూలై ఆరవతేదీనుండి మూడు అడ్వాన్సు ఇంక్రిమెంట్లను ప్రభుత్వం మంజూరుచేసిన విషయం పాఠకులకు విదితమే అయితే, వేతన స్కేలులో అదివరకే గరిష్ట స్థాయి చేరుకొన్న వారికి ఈ ఉత్తరువు వల్ల ప్రభుత్వం ఇప్పుడు పైన పేర్కొన్న విధంగా ఉత్తరువు జారీ చేసింది.

పవాన్ కొచ్చిన్ ఆగమనం

ఎర్నాకులం, డిసెంబర్ 25

కేంద్ర రక్షణమంత్రి చవాన్ నేడు భారత విమానదళానికి చెందిన త్రిశ్యేన విమానంలో మదరాసునుండి ఇక్కడికి వచ్చారు. ఆయన కొచ్చిలోని పౌరాణ స్థావరాలను సందర్శిస్తారు.

పాక్ దుండగుల ముఠాపై భారత పోలీసుల కాల్పులు

జల్పాయిగురిజిల్లాలో అక్రమంగా ప్రవేశించిన వారిపై చర్య

జల్పాయిగురి, డిసెంబర్ 25 (యు.ఎన్.ఐ.)

జల్పాయిగురి జిల్లాలోని బావులోహతి సరిహద్దుస్థావరం సమీపంలోపాక్ దుండగులపై భారత సరిహద్దు పోలీసులు నిన్నటి రోజున పెక్కు రౌండ్లు కాల్చినట్టు ఇక్కడికి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది. కాల్పులవల్ల ఎవరికీ ప్రాణహాని కలుగలేదు.

81 పశువులను అపహరించి తోలుకుపోవాలని యత్నించిన ఇద్దరు పాకిస్తానీలను భారత పోలీసులు అరెస్టుచేసారు. అరెస్టయిన ఈ ఇద్దరిని విడిపించాలనే ఉద్దేశంతో అక్రమంగా భారత భూభాగంలోకి పాక్ దుండగులు ప్రవేశించారు.

యు. పి. ముఖ్యమంత్రికి త్రిపాఠి లేఖ

లఖ్నో, డిసెంబర్ 25 (యు ఎన్.ఐ)

మంత్రివర్గంనుండి తన రాజీనామా సమస్య కాంగ్రెస్ హైకమాండ్ పరిశీలనలో ఉన్నందున, ఈ విషయంలో ఈ లోగా చర్య గైకొనవలసిన అగత్యం లేదని కోరుతూ, ఉత్తరప్రదేశ్ ఆర్థిక మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతా కృపలానికి లేఖ వ్రాసినట్టు తెలుస్తున్నది.

కైరాన్ ప్రభుత్వ అక్రమాలపై న్యాయ విచారణ అభ్యర్థన

జలంధర్, డిసెంబర్ 25 (యు ఎన్.ఐ)

ప్రజలను వత్తిడిచేసి, ముఖ్యమంత్రికి అనుకూలమైన హామీలను పొందడానికి గాను కైరాన్ ప్రభుత్వం అనుసరిస్తున్న అక్రమాలపై న్యాయ విచారణ జరపాలని పంజాబ్ ప్రతిపక్షాల యునైటెడ్ ఫ్రంటు నాయకులు పదిమంది నేడు కోరారు.

సప్తమ నౌకాదళాన్ని తరలించడానికే అమెరికా నిర్ణయం

వాషింగ్టన్, డిసెంబర్ 25 (రాయిటర్)

ఇండొనీషియా, మరొకటి రెండు దేశాలు బహిరంగంగా అభ్యంతరాలను తెలిపినప్పటికీ అమెరికా తమ సప్తమ నౌకాదళం జాబితాకు కొన్ని నౌకలను హిందూమహాసముద్ర ప్రాంతానికి పంపే విషయంలో ముందు చర్యలు గైకొంటూనే ఉన్నది.

ఇండొనీషియా ప్రెసిడెంట్ సుకర్నో విదేశాంగమంత్రి డాక్టర్ సుభాండ్రియో ఈ విషయాన్ని గురించి చేసిన ప్రకటనలను వాషింగ్‌టన్ గమనించినదని, అయితే ఇండొనీషియా ఇంతవరకు ప్రభుత్వ స్థాయిలో అమెరికా ప్రభుత్వంతో ఎటువంటి సంప్రదింపులు జరపలేదని విదేశాంగశాఖ అధికారులు అన్నారు

సప్తమ నౌకాదళ నౌకల విహారానికి మలేషియాతో జతకూడియాకుకల వివాదానికి ఎటువంటి సంబంధంలేదని అమెరికా నౌకాదళ ఉపప్రధానాధికారి ఇటీవల జకార్తా ఇక్కడికి వెళ్ళినప్పుడు ఇండొనీషియా అధికారులకు హామీ ఇచ్చారని వార్తలున్నాయి.

హిందూ మహాసముద్రంలో సప్తమ నౌకాదళం ప్రవేశానికి ఇంకా ఒక తేదీ నిర్ణయించలేదనీ జనవరి తర్వాతనే దాని ఇది జరగకపోవచ్చునని భావిస్తున్నారు.

కాశ్మీర్ విలీకరణపై చర్చ జరపకుండానే పాక్ అసెంబ్లీ వాయిదా

ఢాకా, డిసెంబర్ 25

ముందు అనుకున్నవిధంగా, ఇండియాలో కాశ్మీర్ విలీకరణ సమస్యపై చర్చ జరపకుండానే పాక్ జాతీయ అసెంబ్లీ శీతాకాల సమావేశం నేడు నిరవధికంగా వాయిదా పడినది.

సరుకుల నౌకలో అగ్ని ప్రమాదం

బొంబాయి డిసెంబర్ 25 (యు ఎన్ ఐ.)

బొంబాయి రేవులో, స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర అనే పేరుగల రవాణా నౌకలో నేడు ప్రమాదం సంభవించింది ఈ నౌకలో ప్రత్తిబేళ్ళు విద్యుత్పరికరాలు ఉన్నాయి

అగ్ని మాపక దళ వారు అరుపైరి జరపకుండానే పాక్ జాతీయ అసెంబ్లీ శీతాకాల సమావేశం నేడు నిరవధికంగా వాయిదా పడినది.

సైప్రస్‌లో పోరాట విరమణ ఒప్పందం

నికోసియా, డిసెంబర్ 25 (ఎ ఎఫ్ పి)

సైప్రస్‌లోని గ్రీకు తుర్కీ జాతీయుల మధ్య కాల్పుల విరమణకు నిన్న ఒప్పందం కుదిరినట్టు సైప్రస్ రేడియో ప్రకటించింది.

ఈ ఒప్పందం అమలు కార్యక్రమాన్ని ఒక సంఘం పర్యవేక్షిస్తుంది. ఈసంఘంలో గ్రీకు తుర్కీ జాతీయులు, తటస్థుల ప్రతినిధులు ఉంటారు.

గ్రీకు జాతికిచెందిన సైప్రస్ అధ్యక్షుడు ఆర్చిబిషప్ మకారియోస్ తుర్కీ తెగకు చెందిన ఉపాధ్యక్షుడు ఫజిల్ కుచుక్ ఉభయులూ సమావేశమైన సందర్భంలో అమెరికా బ్రిటన్ రాయబారుల సహకారంతో ఈ ఒప్పందం కుదిరింది

గ్రీకు, తుర్కీ జాతులకు చెందిన నాయకులు పోరాటం జరుగుతున్న ప్రాంతాలలో పర్యటించి ఈ ఒప్పందం ప్రకారం అన్నస్థులనూ, గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేయాలి. వారికి మందులు, ఆహార పదార్థాలు ఎంతవరకు సరఫరాచేయాలో నిర్ధారించి ఈ నాయకులు ఆ ఏర్పాట్లు కూడా చేయాలి

నికోసియాపై గుర్తుతెలియని విమానాల విహారం

నికోసియా, డిసెంబర్ 25

మూడు గుర్తుతెలియని జెట్ విమానాలు నేడు రెండు పర్యాయాలు నికోసియా పట్టణంమీదుగా ఎగిరి వెళ్ళినవి. అంతకు ముందు టర్కీ విదేశాంగ మంత్రి ఫెరిడన్ ఇర్కిన్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, హెచ్చరికకు సూచనగా టర్కీ విమానాలు సైప్రస్‌పై విహరిస్తున్నట్టు తెలిపారు.

సైప్రస్‌లో యుద్ధ విరమణపట్ల బ్రిటిష్ అధికారుల హర్షం

లండన్ డిసెంబర్ 25

సైప్రస్ యుద్ధవిరమణ ఒప్పందపట్ల బ్రిటిష్ అధికారులు నేడు హర్షం వ్యక్తం చేశారు. కాల్పులు విరమణ సైప్రస్‌లో శాంతి పునరుద్ధరణకు తొలి సోపానమని కామన్వెల్త్ వ్యవహారాల కార్యాలయం ప్రతినిధి అన్నారు.

చౌ ఎన్-లై అల్బేనియా పర్యటన

బెల్గ్రేడ్ డిసెంబర్ 25

ప్రస్తుతం ఆఫ్రికన్ రాజ్యాలలో పర్యటన జరుపుతున్న చైనా ప్రధాని చౌ ఎన్-లై అల్బేనియా కూడా సందర్శించగలరని నివర్తా వార్త నిన్న నేడు ప్రకటించింది.

అగ్నిప్రమాదంలో 12 మంది మృతి

బ్యూనస్ ఐరిస్, డిసెంబర్ 25

నేడు ఇక్కడ ఒక చిన్న ఇల్లు అగ్నిప్రమాదానికి గురికాగా పన్నెండు మంది మరణించారు.

ఈశాన్య కెన్యా ప్రాంతంలో అత్యవసర పరిస్థితి ప్రకటన

నైరోబీ, కెన్యా, డిసెంబర్ 25

ఈశాన్య కెన్యా ప్రాంతంలో నేడు అత్యవసర పరిస్థితి ప్రకటించబడినది.

సోమాలిలు నివసించే ఈ ప్రాంతంలో అత్యవసరపరిస్థితి ఏర్పడినట్టు కెన్యా ప్రభుత్వ ప్రకటన ఒకటి పేర్కొన్నది.

వైర ద్వేషాలను అధిగమించి సౌజన్య, సుహృద్భావాలతో ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు

న్యూయార్క్, డిసెంబర్ 25 (ఎ పి.)

విశ్వశాంతి అనే దివ్య ఇంకా ఎంతో దూరాన ఉన్న ధ్యేయమే అయినా శాంతి దూతకీర్తు భగవతుని జయంతి వేడుకల సందర్భంగా సంతుష్టితమైన జగతిలో నేడు శాంతి పవనాలు వీచాయని నిస్సందేహంగా చెప్పవచ్చు.

ప్రపంచ ప్రజలలో అధికభాగం హృదయసీమలలో పరస్పర సుహృద్భావం నేటిరోజున వెల్లివిరిసింది

మానవ స్వర్గలపుచిహ్నా ప్రాయమైన బెత్లెహెం నగరకుడ్యంపై తారు నేడు శవరూప-కార్యరతి. రెండుస్నారు సంవత్సరాల ఓటోగాయాంతరం నేడు వేలాదిమంది క్రైస్తవులు నగరవాసులు సుశ్రేయస్సైన ఉమ్మూనిస్టు కుడ్యాన్ని అధిగమించి తమ ఆప్తులను కలుసుకోగలిగారు.

జాతి విద్వేషాలకు బలియైన అనాయకుల రక్తసిక్తమైన పాలస్తీనా పరిహద్దులలోనైతం నేడు శాంతిసౌజన్యాలు ప్రస్ఫుటంగా గోచరించాయి జీసస్ అవతరించిన బెత్లెహెమ్ పట్టణానికి మూడు వేలమంది అరబ్ క్రైస్తవులు నేడు పుణ్యయాత్రార్థం వచ్చారు క్రైస్తవ దేవాలయాలన్నిటిలోకి అత్యంత ప్రాచీనమైన నేటివిటి చర్చి "బెత్లెహెమ్‌లో జీసస్ జన్మించిన స్థలంలో నిర్మితమైంది) లోని రాత్రిజరిగిన ప్రార్థనలలో 10 వేల మందికి పైగా దేశ దేశాలనుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

పతితులు పతితులైన వారి ఎముక్కలు రక్షణకై అవతరించి క్రీస్తు భగవానుని ఉపదేశాలకు అనుగుణంగా పోప్ పాల్ రోమ్ నగరంలోని ప్రాచీన వాడలో ఉన్న చర్చిలో జరిగిన ప్రార్థనలను నేడు హాజరైనారు.

నిరుద్యోగి అయిన నిరుపేద కార్మికుని నివాసగృహాన్ని పోప్ పాలే సందర్శించారు 15 సంవత్సరాలుగా పక్షవాతంవల్ల శయ్యాగ్రస్తమై ఉన్న యువతిని పోప్ పరామర్శించారు.

బాటికన్‌లో నిన్న అర్ధరాత్రి జరిగిన ప్రార్థనాసమావేశంలో ప్రసంగిస్తూ సర్వసాక్షాత్కరమైన యుద్ధాన్ని విరాగించండి క్రైస్తవులు కొనసాగించవలసిందిగా పోప్ పాల్ విజ్ఞప్తి చేసారు

అమెరికా రాజ్యాధినేత లిండన్ జాన్సన్ నేడు టెక్సాస్ రాష్ట్రంలోని జాన్సన్ సిటీలో తన భార్యా పిల్లలతో ప్రశాంతంగా పండుగ వేడుకలు జరుపుకొన్నారు. కెన్నెడీ కుటుంబంలో పిల్లలు కొంతవరకు పండుగ వరకాలలో సంతోషంగా ఉన్నా పెద్దలెవరూ ఇంకా ఇటీవల దారుణ సంఘటన నుండి తేరుకునే లేదు.

అమెరికన్లందరికీ క్రిస్మస్ హాయిగా గడిచిపోయిందని చెప్పడానికి వీలులేదు

దక్షిణ వియత్నామ్‌లో 16 మంది అమెరికన్ సైనికులు నేడు టర్కీకోళ్ళతో సహా విందారగించడానికై ఆసీనులయారు కాని ఏ క్షణంలో సైగాన్ శాంతులు చెలరేగవచ్చునని నేడు కాదనడం కాదు నియట్ శాంతి దూరం కాలేదు నియట్ శాంతి దగ్గిల్లాలు సమ్మతాన్నవగించాయి

(మిగతా 2వ పేజీలో)

పంచాంగం

గురువారం
26 12 1963

శ్రీ శోభకృత్ సంవత్సర మార్గశిర మాస్య యుగళి శుద్ధ దశమి ఉదయం 8-28 వరకు. ఉపరి ఏకాదశి తెల్లవారు జామున 5-37 వరకు అశ్విని నక్షత్రం 1 32 వరకు వర్జ్య ఉదయం 9-50 మొదలు 11 19 వరకు. పునర్వర్జ్య రాత్రి 10 15 మొదలు 11-42 వరకు.

ముక్కోటి ఏకాదశి

వ్యాపారస్తులకు:- వెండి బంగారాలు సరి ప్రత్తి నూలు మంది నూనె దినుసులు మంది, మిరియాలు కందులు తేజి.

రైతులకు:- కోతలకు పశువృద్ధికి నూతన ప్రారంభములకు అనుకూలము

మంచి చెడ్డలు:- వయోధికులకు, గవర్నమెంటు ఆఫీసు పనులకు, అగ్రిమెంట్లకు కాంట్రాక్టులకు, డబ్బులావాదేవీలకు ఉద్యోగాలలో చేరుటకు నూతన ప్రారంభి-చుటకు సంఘ కార్యాలకు అనుకూలము

అదృష్ట సంఖ్యలు:-6-8-3.

ఆంధ్రభూమి

గురువారం, డిసెంబర్ 26-63

"దేవతా వస్త్రాలు"

దేవతా వస్త్రాల బండారాన్ని ధైర్యంగా బయటపెట్టేవారు కాంగ్రెస్ అగ్రనాయకులలో ఉండడం అసాధ్యమైన యీ రోజుల్లో శ్రీ ఎస్. కె. పాటిల్ విలక్షణమైన సాహసాన్ని ప్రదర్శించడం సంతోషించదగినది. మద్య నిషేధపు చట్ట వైఫల్యం గురించి మొన్న ఆయన బొంబాయిలో కుండబద్దలు కొట్టినట్లు మాటాడి, ఆ చట్టాన్ని రద్దుచేయడం సర్వ విధాలా సముచితమని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ, అలా మాటాడడానికి సామాన్యమైన ధైర్యం చాలదు. ఐతే - శ్రీ పాటిల్ మొహమాటపడి తన అభిప్రాయాలను ఎన్నడూ దాచుకోలేదు. కామరాజ పథకం గురించి కూడా తనకు తోచిన నిజాన్ని నిర్భయంగా ప్రకటించారు. ఆయన అభివృద్ధి నిరోధకుడని, పెట్టుబడిదారీ వర్గాల స్నేహితుడనీ, సోషలిజానికి వ్యతిరేకి అనీ "అభ్యుదయ వర్గాలు" ప్రచారం చేస్తూంటాయి. నిజానికి క్యాపిటలిస్టులతో స్నేహం చేసి వారి సహాయాన్ని పొందని కాంగ్రెస్ నాయకులు లేరు. పైకి సోషలిజమ్ వల్లిస్తూ, లోలోపల ధనిక స్వామ్యాన్ని ప్రేమించే వారి కన్న, పాటిల్‌లో ఎక్కువ నిజాయితీ ఉంది. పోతే - అభివృద్ధి నిరోధకులు ఎవర నేది కాలం నిర్ణయించాలి.

మద్యనిషేధం అనే దేవతా వస్త్రాలను శ్రీ పాటిల్ తొలగించివేశారు కనుక చాలామంది పెద్దలకు ఆగ్రహం కలగడం సహజం. చట్టం విఫలమైందని పెద్దల కందరికీ తెలుసు కాని అంగీకరించే నైతిక ధైర్యం లేదు అనవరతం గాంధీజీని స్మరించే ఆయన వారసులకూ గాంధీజీకీ అక్కడే హస్తిమశకాంతర వ్యత్యాసం ఉంది "నేను ఘోరమైన పొరపాటు చేశాను" అని అంగీకరించే నైతిక ధైర్యం గాంధీజీకి ఉండేది అందే కాదు రాజకీయాలలో కూడా ఆయనెప్పుడూ మొండిపట్టు పట్టలేదు దేశప్రజలకు ఆయన వ్యతిరేకి కాని అది అనివార్యమైనప్పుడు సరళతతో అంగీకరించారు. అలాగే అహింసా సిద్ధాంతానికి వ్యతిరేకమైనా దాన్ని తన సాయుధ పోరాటాన్ని సమర్థించారు.

అనుచిత అనుయాయులు మాత్రం ప్రాజ్ఞుడైన నన్ను స్వీయ ప్రతిష్ఠకు ఎక్కువ ప్రాముఖ్యమిస్తారు. తాబట్టిన కుందేటికి మూడేకాళ్లు అని చివరదాకా వాదించడంలో వారికి వారే సాటి. లేకపోతే మద్యనిషేధ చట్టం తీసుకువచ్చిన అనర్థాలను చూడనొల్లకుండా యింతకాలం మొండిపట్టు పట్టరు చేక్ చంద్ కమిటీ దేశమంతా తిరిగి చట్ట ఫలితాలను వివరించిన్నది నిషేధం తర్వాత త్రాగుడు దేశంలో మరింత ఎక్కువైందని రుజువైంది. సంఘజీవితమే కలుషితమై చట్టం అమలులో ఉన్న రాష్ట్రాలన్నింటిలోనూ దొంగసారా ఉత్పత్తి, రౌడీల విజృంభణ ఎక్కువే. సారా బట్టీలు వంటిళ్లలోకి ప్రవేశించాయి. ఆ సంగతి కాంగ్రెస్ పెద్దలే లోపాయికారీగా అంగీకరిస్తారు. నిజమేమిటో వారికీ తెలుసు. కాని ఉష్ట్రపక్షులవలె యిసుకలో తల దూర్చివేయడం పాలసీగా పెట్టుకున్నారు.

ఎట్టకేలకు శ్రీ పాటిల్ ధైర్యంచేసి ఉన్న సంగతి బైట పెట్టారు. కాంగ్రెస్ పెద్దలు వినీ విననట్లు ఊరుకుంటారా? లేక పాటిల్ మీద అగ్రహించి క్రమశిక్షణ చర్య తీసుకుంటామని బెదిరిస్తారా? వేచి చూడవలసి ఉంది. ఒకటి మాత్రం నిజం. ఈ నిరర్థక చట్టం, దుష్ఫలితాల నిస్తున్న చట్టం, రద్దు చేయవలసిన సమయం రాక తప్పదు. అది తథ్యం. ఆ సమయం వచ్చేవరకూ పాలక వర్గం మొండిపట్టు పడుతుందా, లేక, చేసిన పొరపాటును యిప్పటికైనా దిద్దుకుంటుందా అనేదే ప్రశ్న. అభిప్రాయ భేదాలను గాంధీజీ సహించడమేకాక గౌరవించే వారుకూడా; నేటి పాలక వర్గం అభిప్రాయ భేదాలను సుతరామూ సహించదు. క్రమశిక్షణ పేరుతో కసితీర్చుకుంటుంది. నేడు పాటిల్ పైన పెద్దలు విరుచుకు పడవచ్చు. కాని ఎవరిది ప్రాజ్ఞత అనే తీర్పు చివర కు చరిత్ర చెపుతుంది.

1961 లో నీలకంఠ శిఖరాన్ని ఆరోహించిన మాట యదార్థమే

నరేంద్ర కుమార్ జట్టు వాదనపై దర్యాప్తు సంఘం నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 24 (పి టి ఐ)

హిమాలయాలలో 21,640 అడుగుల ఎత్తునగల నీలకంఠ శిఖరాన్ని 1961లో అధిరోహించామనే కెప్టెన్ నరేంద్ర కుమార్ నాయకత్వానగల బృందం వాదనను దర్యాప్తు సంఘం ఆమోదించింది.

నీలకంఠ శిఖరాన్ని ఈ జట్టు ఆరోహించిందా అనే సందేహాలు వచ్చిన ఫలితంగా ఈవిషయంలో దర్యాప్తు జరిపే నిమిత్తం భారత పర్వతారోహక సంస్థ ఈసంఘాన్ని ఇటీవల నియమించింది.

శ్రీ ఎ. పి. శర్మ, మేర్పాలు పుర్పాలో బ్యాంక్, లఖ్నాగియా లు లామా ముగురూ 1961 జూన్ 13 వ తేదీన ఈ శిఖరాన్ని అధిరోహించారు

సుమారు 30 అడుగుల లోతున అర్ధ చంద్రాకృతిలో ఉన్న శిఖరస్వరూపం, రెండవ బృందం అవసేసినచోటగల రాళ్ళు మొదలైన వాటిపై ఈ బృందం ఛాయాచిత్రాలు తీసింది అక్కడకు వెళ్ళకుండా ఈ ఫోటోలు తీయడం అసంభవమనీ శిఖరాన్ని వారు అధిరోహించారనడానికి ఇవే తార్కాణమనీ ఈ సంఘం పేర్కొన్నది

తమ ఆరోహణను గురించి శ్రీ శర్మ అతిశయోక్తులు చెప్పడం వల్లనే అనుమానాలు వచ్చాయనీ అందువల్ల భవిష్యత్తులో అటువంటివి చేయరాదనీ ఈ సంఘం హితవు చెప్పింది

నేటి వరకు అయినప్పటికీ ఈ శిఖరాన్ని 1964 లో మళ్ళీ అధిరోహించడానికి యత్నించాలనీ ఈ బృందంలో కొంతమంది పాతవారితో సహా కొత్త వారిని కూడా చేర్చుకోవాలనీ ఈ సంఘం సిఫారసు చేసింది.

రాజకీయ పర్యావలోకనం

మద్యనిషేధం: ఆచరణలో ఎదురయే సమస్యలు

దేశంలో మద్యనిషేధాన్ని అమలు జరిపి తీరుతుకు అవిరళ కృషి సల్పుతున్న మద్యనిషేధమండలి యిటీవల హైదరాబాదులో ఒక సమావేశం జరిపింది ఈ మండలి ఒక అనధికార స్వచ్ఛంద సేవా సంస్థ దీనికి ప్రజాశాంతి సంఘసహకార సానుభూతులు ఉన్నాయి

ఆంధ్ర ప్రదేశానికి పట్టంకట్టినంత వరకూ మద్యనిషేధం విషయంలో ఎదుర్కొనే సమస్యలు రెండు: ఒకటి తెలంగాణా ప్రాంతానికి కూడా ఈ పథకాన్ని వర్తింప జేయటం, రెండు: ఆంధ్ర జిల్లాలలో దానిని తీవ్రంగా అమలు జరపటం ఘటిలో తెలంగాణా ప్రాంతానికి వర్తింపజేసే విషయమై శ్రీ మొరార్జీ దేశాయికి శ్రీ సంజీవరెడ్డికి అభిప్రాయ భేదం వచ్చింది

శ్రీ మొరార్జీ దేశాయి ఈ మండలి సమావేశానికి అధ్యక్షత వహిస్తూ మద్యనిషేధాన్ని తీవ్రంగా అమలు జరిపేందుకూ తెలంగాణా ప్రాంతానికి వర్తింపజేసేందుకూ పట్టిబంధకాలుగా అడికారుల అవినీతి. ప్రభుత్వాదాయానికి రాగల నష్టమూ, కాంగ్రెసు నాయకుల విముఖత కారణాలు కారాదన్నారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రసంగిస్తూ మద్యనిషేధ విధానం సంచి వైదొలగటం సమస్య కావేకాదని, కాగా దాని ఆచరణలో వచ్చే సమస్యలనూ ఆర్థిక విషయాలనూ గుర్తుపెట్టుకోవటం అవసరమన్నారు. ఈ విధంగా యిద్దరి అభిప్రాయాల్లోనూ కొంత వైరుధ్యం పొడగట్టింది.

తెలంగాణాకు మద్యనిషేధం విస్తరింపజేసే విషయం ప్రధానంగా నిర్ణయి పవలసింది వాస్తవానికి ఆ ప్రాంతీయ సంఘం అందువల్ల శ్రీ సంజీవరెడ్డి ఆ విషయమై అభిప్రాయాన్ని ఖచ్చితంగా చెప్పలేదు మొత్తం మీద యీ విధానం విజయవంతం కావాలంటే దేశమంతటా వర్తింపజేయటం అవసరమని పేర్కొన్నారు. పైగా దీనివల్ల నిరుద్యోగులయే వారి ఆర్థిక స్థితిని కూడా ఊహించాలన్నారు ఈ సందర్భంలో యీ శాఖలో పని చేసే సిబ్బంది నీతి బాహిర ప్రవర్తన, అధికారులలో చేకూడా కొందరు కాంగ్రెస్ వాదుల్లో కూడా ఈ విధానం పట్ల గల అవిశ్వాసమూ కూడా పరిగణనకు వస్తాయన్నారు.

అయితే శ్రీ సంజీవరెడ్డి పేర్కొన్న యిబ్బందులు శ్రీ మొరార్జిదేశాయ్‌కి అంగీకారం కాలేదు మద్య నిషేధమన్నది. ఒక ప్రభుత్వ విధానమని, దానిని అమలుపరచటంలో తమ విధులను సక్రమంగా నిర్వర్తించని అధికారులను తీవ్రంగా శిక్షించాలని ఆయన అన్నారు అదే విధంగా యీ విధానం పై విశ్వాసం లేని కాంగ్రెసు వాదులను ప్రోత్సహించి వారికి పదవులు పెట్టి కాంగ్రెసు లక్ష్యం దృష్ట్యా గాంధీజీ అభిప్రాయాల దృష్ట్యా దీని ప్రాముఖ్యతను గుర్తించేటట్లు చేయాలన్నారు

అసలు యీ విధానాన్ని సక్రమ దృక్పథంలో అర్థం చేసుకోవటం చాలా అంధ్రప్రదేశ్ మంత్రి మండలిపై నూటిగా పడలేదు అంతేకాకుండా, చిరకాలంగా పదవుల్లో ఉన్న కాంగ్రెస్ వాదులు వైదొలగి సంస్థాగత కార్యనిర్వహణకు వినియోగిస్తే మాత్రం కూడా దాదాపు విపరీతించివచ్చే ఉంది ఈ పరిస్థితిలో సంజీవరెడ్డి తీసుకున్న నిర్ణయం ఆ పథకం పరమోద్దేశ్యాన్ని ఆచరించి చూపినట్లే అయింది.

పరిపాలనా నిర్వహణలో విలంబన జరగకుండా ముఖ్యమంత్రి వివిధజిల్లాలలో పర్యటనలు జరుపుతూ, ఉద్యోగులలో అవినీతికర ప్రవర్తన తలయెత్తకుండా గమనిస్తూ ప్రజలకోరికలను మన్నిస్తూ వాటిని సఫల చేసేందుకు సాధన సౌకర్యాలను రూపొందిస్తూ ఉండటం హర్షించదగిన విషయం-

మంత్రిత్వ శాఖల పునర్విభజన మూలంగా శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి కాంగ్రెసు శాసన సభ్యులకీ, మంత్రి మండలికీ నాయకులైనారు. శాసన సభా నాయకత్వం బాధ్యతాయుతమైన స్థానం. ఇంతేకాకుండా, ఆయనకు అదనంగా వచ్చిన శాఖల మంత్రిమండలిలో ఆయన ప్రాముఖ్యత కూడా పెరిగింది శ్రీ బ్రహ్మానందరెడ్డి యీ నూతన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించగలరని వారిశ్వాసం ఎటువంటి క్లిష్ట సమస్యలనయినా పేర్కులోర్చుతో పరిష్కరించట ఆయన ప్రత్యేకత పదుల పొప్పించడం. కాపాడ్యక్షత సులభాయాసంగా కార్యాలు నిర్వహించగలిగిన దక్షులు ప్రతిపక్షం వారివి చెందువాడకుండా, తన ప్రధానవిషయం మీద పట్టువిడువకుండా నేర్పు యుక్తులలో నెగ్గుకురాగలిగిన వారు.

మంత్రిత్వశాఖల పునర్విభజనలో అదనపు బాధ్యతలను స్వీకరించిన మరో యిద్దరు మంత్రులు శ్రీ ఎస్ నుబ్బారెడ్డి డాక్టరు ఎం. ఎస్ లక్ష్మీనరసయ్య

శ్రీ సుబ్బారెడ్డి నిర్వహిస్తూ ఉన్న నీటిపారుదల. విద్యుచ్ఛక్తి శాఖకు అదనంగా రవాణా సౌకర్యాలూ, భవనాలూ, రహదారుల శాఖలు చేర్పడం జరిగింది

డాక్టర్ లక్ష్మీనరసయ్యకు మధ్యతరగతి, లఘుపరిశ్రమలశాఖకు అదనంగా భారీ పరిశ్రమలు కూడా అప్పగించారు పారిశ్రామికంగా వెనుకబడి ఉన్న యీ రాష్ట్రంలో వివిధ పరిశ్రమల పరుమ సమన్వయం కుదిర్చి రాష్ట్ర పురోభివృద్ధికి కృషి జేసేందుకు డాక్టర్ లక్ష్మీనరసయ్యకుమన్నమైనఅవకాశంలభించింది

తెలంగాణా ప్రాంతపు మంత్రులు ప్రస్తుతం పరిశ్రమలు, ఆతరంగిక వ్యవహారాలు, రెవెన్యూ, వ్యాయశాఖల వంటి ప్రధాన పరిపాలనా శాఖలను నిర్వహిస్తున్నారు అందువల్ల అభిప్రాయ భేదాలకు తావులేదు

శ్రీ పి. వి నరసింహారావు నిర్వహిస్తూఉండే శాఖల్లోకొన్ని వేరేవారికి యివ్వడం జరిగింది. ఇది విశాలదృక్పథమై నప్పటికీ ప్రస్తుతం వారు నిర్వహిస్తూన్న వ్యాయశాఖకూడా ప్రముఖమైనదే. చట్టాలు క్లిష్టమవుతున్న యీ పరిస్థితిలో న్యాయశాఖపై వారు దృష్టిని కేంద్రీకరించి కృషిచేస్తున్నందుకు అవకాశం లభిస్తున్నది.

టి. టి. కె. సూచనలు

(1వ పేజీ తరువాయి)

కేంద్రీకరించాలని ఆయన అన్నారు.

విదేశ పెట్టుబడి

ప్రయివేటు రంగంలో పెట్టుబడి పెట్టదానికి విదేశాలకు సౌకర్యాలు కల్పిస్తున్న విషయాన్ని ప్రస్తావిస్తూ పెట్టుబడిపెట్టే అవకాశాన్ని విదేశాలకు ఇంకా అధికంగా కలగచేసే సమయం అవన్నమైనదని తమ అభిప్రాయ మని ఆయన అన్నారు దేశ ఆర్థికాభివృద్ధికి దానివల్ల సమకూరే సహాయం కంటే దేశ ఆదాయ వ్యయపరిస్థితిపై పడే భారం తక్కువగా ఉన్నంత వరకూ ప్రయివేటు రంగంలో విదేశీ పెట్టుబడికి అవకాశం కల్పించడం సమర్థనీయమే పని అయన వివరించారు, ముఖ్యంగా అభివృద్ధి పరచుకోవలసిన రంగాలను విదేశీ సంస్థలకు తనంతా పెట్టకుండా ఉండేందుకు అభివృద్ధి కార్యక్రమం తొలి దశలలో సర్వవిధాలా జాగ్రత్త పడడం అవసరమని ఆయన అన్నారు అయితే ప్రధానమైన రంగాలన్నిటిలోనూ ప్రభుత్వ రంగ పరిశ్రమలను ఏర్పాటు చేయడం వల్ల విదేశాల ప్రయివేటు సంస్థల ప్రాబల్యం హెచ్చుతుందేమోనని ఇక భయపడవలసిన అవసరం పెద్దగా లేదని ఆయన అన్నారు

మిత్ర దేశాలనుండీ, అంతర్జాతీయ సంస్థలనుండీ సహాయాన్ని పొందడం మరికొన్ని సంవత్సరాలవరకూ అవసరమేనని ఆయన అన్నారు. అభివృద్ధి కృషిలో అంతర్జాతీయ రంగంలో సహకారాన్ని ఒక ప్రక్క పొందుతూనే మరోప్రక్క ఆర్థికంగా విదేశసహాయంపై విపరీతంగా ఆధారపడక అత్యంత సాధారణ అనుగుణమైన పద్ధతిలో ప్రణాళికలను రూపొందించుకోవడం అవసరమని ఆయన అన్నారు.

బాధ్యతల పంపిణీ

(6) వివిధ రంగాలలో అభివృద్ధి సాధనకు బాధ్యతల పంపిణీ విషయంలో ఆర్థిక మంత్రి శాస్త్రీల ఆర్థిక పరిస్థితి నాటికి ఇబ్బందికరంగా మారుతున్న దృష్ట్యా జరిగేసమీ. విద్యుచ్ఛక్తి రంగాలలో భారీ ప్రాజెక్టుల ప్రాధాన్యం దృష్ట్యా ఇతః పూర్వం రాష్ట్రపతిలో ఉన్న ఈ ప్రధానమైన అభివృద్ధి ప్రాజెక్టుల అమలు విషయంలో ఇక ముందు కేంద్రం అధిక భారం వహించాలని గుర్తించడం జరుగుతున్నదని అన్నారు "ఈ రంగంలో బాధ్యతలను మార్చడం వల్ల కలిగే పర్యవసానం ఒక చేమిటంటే ఇటువంటి ప్రాజెక్టులవల్ల పొదుపరణంగా అంటిపెట్టుకొని ఉండే శాఖా వేశం, ప్రాంతీయ సంకుచితత్వాలకు అదులు ఆర్థికంగా ఆ ప్రాజెక్టు ఎంతమేరకు ప్రయోజన కరమనే విషయానికి ప్రాధాన్యం లభిస్తుంది.

ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల బాధ్యతలు

ఇకపోతే ప్రభుత్వ ప్రైవేట్ రంగాల బాధ్యతల విషయంలో ప్రాథమిక పరిశ్రమల అభివృద్ధి విషయంలో ప్రభుత్వ రంగానిదే ప్రైవేట్ రంగం మీద పైచేయిగా ఉండాలన్న విధానంలో మౌలికమైన మార్పులు చేయవలసిన అవసరం ఏమీ ఏర్పడలేదని శ్రీ కృష్ణమాచారి అన్నారు "ప్రాధాన్యంలో మార్పులు జరగవలసిన అవసరం ఏదైనా ఉన్నదనుకుంటే ఈ రెండు రంగాల మధ్య సమన్వయసాధనకు కొత్త మార్గాలను రూపొందించే విషయంలో, పరస్పర పూర్వకంగా ఉంటూ ఈ రెండు కలసి మొత్తం మీద జాతీయార్థిక వ్యవస్థ పటిష్ఠాభివృద్ధి దోహదంచేసే విషయంలోమ అ మార్పు జరగవలసి ఉందన్నారు.

సమన్వయ కృషి ముఖ్యం

ఆర్థిక వ్యవస్థ లోని ప్రధాన రంగాలలో మనం ఎంతవరకు కృతకృత్యులమైనామనే విషయంపైనే శాస్త్రీయ ప్రణాళిక విజయం ఆధారపడి ఉన్నదని శ్రీ కృష్ణమాచారి అన్నారు

ఇటీవలి కాలంలో వ్యవసాయ రంగంలో అభివృద్ధి అవసరపు స్థిరీకరణ ఉండటానికి పారిశ్రామిక రంగానికి రవాణా, విద్యుచ్ఛక్తి తదితర రంగాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వడమే కారణమని వాదించేవారికి తాము ఎంతమాత్రం ఏకీభవించడం లేదని ఆయన అన్నారు. "అన్ని ప్రణాళికలలో మనము వ్యవసాయోత్పత్తిని వృద్ధిపరచడానికి అత్యధిక ప్రాధాన్యం ఇచ్చామన్నారు

అభివృద్ధిచెందుతున్న ఆర్థిక వ్యవస్థలో పారిశ్రామికీకరణ పాత్రను గురించి చెబుతూ ప్రాథమిక పరిశ్రమలకు. తదనుబంధంగా ఏర్పడే పనులు కలిగించవలసిన సౌకర్యాలకు హెచ్చు పెట్టుబడి పెట్టవలసి ఉంటుంది రెండవ ప్రణాళికలో లోహ పరిశ్రమ అభివృద్ధి పట్ల అధికశ్రద్ధ వహించడం జరిగింది దానివి ఇంకా వృద్ధిపరచవలసిన అవసరం ఉంది. పెట్టుబడివస్తువులు, వాటినిఉత్పత్తి చేయడంలో ఉపయోగపడే అన్ని రకాల వస్తువులను ఉత్పత్తిచేసే పెక్కు పరిశ్రమలు దేశానికి ఈ నాడు కావాలి. అందుకేగ రెండవ ప్రణాళికలో ప్రారంభించి మూడవ ప్రణాళికలో కొనసాగించడానికి యత్నిస్తున్న పనికి ప్రాధాన్యం ఇవ్వవలసి ఉంటుంది,

రసాయనిక పరిశ్రమలకు అధిక ప్రాధాన్యం ఇవ్వవలసిన సమయం వచ్చినదని ఆయన అన్నారు. ఈ పరిశ్రమలు ఉత్పత్తి లక్ష్యాల విషయంలోనే కాక వ్యవసాయంపై (ఉదాహరణకు రసాయనిక ఎరువులు ప్రభావం చేయడం లో కూడా కీలక పాత్రమ వహిస్తున్నాయని ఆయన అన్నారు,

ప్రజా జీవితంలో జీవిత భీమా

(జీవితభీమాసంస్థ నూతన భవనాలకు బొంబాయిలో ప్రధానిచేతా) వేడు ప్రారంభోత్సవం జరుపుతున్నారు ఈ సందర్భంలో సంస్థ కార్య కలాపాలను పాఠకులకు పరిచయం చేసే ఈ వ్యాసాన్ని ప్రచురిస్తున్నాము—సం)

ఆర్థిక చిన్న పట్టణం. అడుచిన్నలోక్లబ్బు, అందులో మారు మూల కూర్చున్న వ్యక్తి అన్నాడు—"జీవిత భీమాలో నాకు నమ్మకంలేదు. కాని ఎల్ ఐ సి. మాత్రంనాకు నచ్చింది—" స్పష్టంగా యిది పరస్పరవిరుద్ధం. "జీవిత భీమా ఉపయోగం లేనప్పుడు ఎవరైనా ఎల్. ఐ. సి అంటే యిష్టపడుతారా? అన్నారు మిగతావారు.

అద్భుతమైన సమాధానం వచ్చింది. "ఈ ప్రాంతంలో ప్రజలు మంచినీటి సరఫరాలేకపోవడంతో బాధపడ్డారుఎల్ ఐ సి ధర్మమాఅని యీ పరిస్థితిని మెరుగు పరచుటకు పథకాన్ని అమలు జరుపుతున్నారు"

నిజమే కాని జీవితభీమాలో లక్షలాది ప్రజలకు నమ్మకమే లేకుండేటి యీ పథకాలు ఎల్ ఐ.సి. ఎక్కడవుండేవో? తమ జీవితభీమా పట్టాలను అమలులో పుంచుటకు లక్షలాది ప్రజలు మాసాలు తరబడి వీళ్ళతరబడి ప్రీమియములు చెల్లించకుండా వుంటే, ది నానికి రు 20 లక్షల ఎల్ ఐ సి. పెట్టుబడి ఎక్కడవుండేది?

ప్రజల జీవితాల్లో, జాతి జీవితంలో జీవితభీమా అతి ప్రధానమైన భాగం ఎలా అయిందో చూడండి

జీవిత భీమా ముఖ్యంగా కుటుంబానికి రక్షణయిచ్చే భద్రతా చర్య అనేక విధాలుగా జీవిత భీమాకు, ప్రజలకు ప్రత్యక్ష సంబంధముంది దీనివల్ల ప్రజా జీవితంలో అత్యంత ప్రభావమైన మార్పులు వస్తున్నాయి, చూడండి ప్రాథమిక అవసరాలు తిండి బట్ట నీడ ప్రజలు వీటిని సంపాదించుకొనుటలో సహాయం చెయ్యటం లేదనవచ్చు నిజమే ప్రత్యక్షంగా కాదు కాని పరోక్షంగా యితర విధాల చేస్తోంది. ప్రభుత్వానికి అప్పులు యిస్తోంది అనేక విధాల ప్రభుత్వ పథకాల్లో పెట్టుబడులు పెట్టతోంది. ఎందుకు? ఉత్పత్తిని అధికం చెయ్యడానికి. ప్రజల నుండి ప్రీమియం రూపంలో సొమ్మును సేకరించి దేశాభివృద్ధికి అందివ్వడం ద్వారా ప్రజాసహకారం తీర్చుటలో ఎల్. ఐ సి. పాత్ర మహత్తరమైనదే ఆవులో మిల్లుల్లో ప్రత్యక్షంగా పెట్టుబడులు పెట్టడం, ఖాదీ తదితర గ్రామీణ పరిశ్రమల్లో ప్రభుత్వ సహాయము. అలాంటి ప్రజల వస్త్ర సమస్యను తీరుస్తాయి.

ఇల్లు? నిజమే కాని దేశానికి కంత కూడా అటువంటిది పట్టణమే. కాని అనేక గృహ నిర్మాణ పథకాల క్రింద ఆర్థిక సహాయంచేస్తూతన నిధులు అనుమతించినందువలన గృహ నిర్మాణానికి ఎల్. ఐ సి. చేయూతనిస్తోంది,

అసలు జాతానికి పద్దాం, పురపాలక సంఘాలకు ఎల్. ఐ సి. యిచ్చే అప్పులు మంచినీటి సరఫరా అభివృద్ధికి, మురుగు నీటి సౌకర్యాల ఏర్పాటుకు దోహదమవుతున్నాయి. అందువల్లనే ఆ చిన్న పూళ్ళో ఆక్టర్ పక్కుడు జీవితభీమాను కాకుండా ఎల్ ఐ.సి పొగిడాడు అశ్చర్యం లేదు.

కాని వివేకవంతులు మాత్రం ఎల్ ఐ సి నుండి జీవితభీమాను వేరు చేయరు. అంత మొండిగా జీవితభీమాలో నమ్మకం లేకుండామా వుండరు. ఎందువల్ల వంచే సమష్టి హిందూకుటుంబం విచ్ఛిన్నమైన కారణంగా ప్రత్యేక్షీ ఎదరి వారికి సహాయం చేయాల్సిన వేట సమాజంలో ప్రజాజీవితంలో జీవితభీమా బాగా అల్లబడి వుంది. ఆధునిక యుగానికి అనుగుణంగా ప్రత్యేక్షీ తనకుటుంబ భవిష్యత్తుకు ఏర్పాట్లు చేయాలి, ఈ భావి రక్షణను కలిగించడానికే గాక, ప్రజల పొదుపు సొమ్ములను సేకరించి పెట్టుబడి పెట్టి, తద్వారా ప్రజలు ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని జీవిత భీమా ప్రయోజనాలను పొందేలా చేయుటకే జాతీయం చేయబడిన జీవిత భీమా ఉద్దేశించబడింది

ఇక ఉపాధి అంటారా? అవును తిండి, బట్ట, నీడ ఉపాధిపైనే ఆధారపడి వున్నాయి. బయటా ఆఫీసులో కొద్ది వేలు పగెట్లగా కొన్ని వేల మందికి ప్రత్యక్షంగా ఉపాధిచూపవచ్చు. కాని పరోక్షంగా క్రొత్తగా ప్రారంభించిన ప్రతి పరిశ్రమా లేదా మరేదైనా ప్రాజెక్టు ఉపాధి సౌకర్యాలను అధికం చేస్తుంది ఎల్ ఐ సి యిచ్చేప్రతి రూపాయకు యితర పెట్టుబడులు చేర్చబడుతాయి ఇదే అధికమైన పారిశ్రామిక వ్యవపాయ కార్యకలాపాలకు దారితీసి ప్రజల ఉపాధి అవసరాలను తీరుస్తుంది

నిజమే తిండి, బట్ట నీడ, ఉపాధి వుండాలి స్వేచ్ఛా స్వతంత్ర జాతిగా జీవించడానికి అభివృద్ధి, రక్షణ కృషిలో మెలకువగా వుండాలి. దారిద్ర్యాన్ని పారద్రోలి అభ్యుదయానికి పథకం పేయాలి. ఇందువల్ల భవిష్యత్తులో ప్రజలు ఉత్తమోత్తమ జీవితం గడుపుటకు యివి సహాయపడతాయి

ఇందుకొరకే దేశ వర్తమాన ప్రణాళికలకు అవసరమైన వస్తువా మగ్రి సంగ్రాలు ధనం కావాలి అదే ప్రజల దారిద్ర్యంపై ప్రజలదాడిఇదులోకూడా జీవితభీమా ద్వారా పారిశ్రమణకై పొదుపుచేసిన సొమ్ములు యీ లక్ష్యాలను సాధించుటలో తగు విధంగా తోడ్పడుతాయి.

ప్రజా జీవితంలో జీవితభీమా నిధులు కాకని అతిశయంటూ లేదు. ఉన్నత జీవన సాధనకై ప్రభుత్వ పథకాలు మొదలైన వాటిలో పెట్టుబడులు రోడ్లువేయడం గృహనిర్మాణం రాకపోకల సదుపాయాలు, వ్యవసాయాభివృద్ధి, విద్యా, ఆరోగ్య సద పాయాలు కలిగించడానికి దోహద మవుతాయి. అల్లాగే పరిశ్రమల గృహ నిర్మాణ పథకాలు, గనుల తవ్వకం, ఆవులో పరిశ్రమ, బొగ్గు విద్యుత్ పరికరాలు, ఇనుపసారం, కాగితం అట్టలు, సిమెంటు, ఇనుము ఉక్కు పరిశ్రమలలో ఎల్. ఐ. సి. పెట్టుబడులు కూడా అంతే!

వాస్తవానికి భారతదేశం ఆత్మవిశ్వాసంతో, వ్యక్తితో స్వయం సమృద్ధిగల దేశంగా తన సముచితస్థానాన్ని ఆక్రమించుటకు దేశంలోని వనరులను సేకరించే వివిధరంగాలలోను జీవిత భీమా నిధులు ప్రముఖ పాత్రవహిస్తున్నాయి.

ఈ విధంగా జీవిత భీమా జాతీయ ఆర్థిక వ్యవస్థలో అత్యంత ప్రధానమైన పాత్ర వహించడంలో ఆశ్చర్యం లేదు. ఇల్లాగే ప్రజలు, జీవితభీమా అతగా తోడుగా నడుస్తాయి. ఒకరికొకరు సహాయం చేసుకొంటూ, ఇద్దరూ కలిసి దేశానికి సాయం చేస్తారు.

నాగారం సమితి ఉపాధ్యాయసంఘం నూతన కార్యవర్గం

సూర్యాపేట, డిసెంబర్ 24

నాగారం సమితి రాష్ట్రోపాధ్యాయ సంఘం ఎన్నికలు ఈ నెల 15వ అర్వపల్లి గ్రామంలో జరిగినవి ఎన్నికల నిర్వహణాధికారి శ్రీ పి లక్ష్మారెడ్డి ఈ దిగువ పేర్కొనినవారు ఎన్నికైనట్లు ప్రకటించారు.

అధ్యక్షుడు: శ్రీ కె. అనంతరెడ్డి తిరుమలగిరి) ఉపాధ్యక్షుడు: శ్రీ జానకి రామారావు, (తిమ్మాపురం.) కార్యదర్శి: శ్రీ డి. రామోదరరెడ్డి (పడిగిరి), సహాయకార్యదర్శి: శ్రీ పి. అనంతరెడ్డి (అన్నారం), కోశాధికారి: శ్రీ బి. రాంరెడ్డి (వర్ధమానుకోట)

హత్యానేరంలో పార్లమెంటు సభ్యునికి బెయిలు నిరాకరణ

కడలూర్, డిసెంబర్ 23 (పి. టి. ఐ)

చిదంబరం ధనపాల్ హత్య కేసు ముద్దాయియైన గోపాలకృష్ణన్ తరపున వాళుబెరసేసిన బెయిలుదరఖాస్తునుఇక్కడ సెషన్సుజడ్జి ఈ వాళ నిరాకరించారు

ఈ కేసులో గోపాలన్ మరి పలు గురుముద్దాయిలపైన క్రిమినల్ కుట్రకై (120 బి భారత శిక్షాస్మృతి), విల్లుపురం సబ్ డివిజనల్ మెజస్ట్రేటు డిసెంబర్ 18వ తేదీ నాడు శిక్షకు పంపారు

ముద్దాయికి ఎక్కువపలుకుబడిఉన్నందువల్ల "పోలీసు నిమా ఉండినప్పటికీ పాడులను తిప్పివేటానికి భగీరథ ప్రయత్నం" చేయగలడని, పైన పేర్కొనిన పార్లమెంటు సభ్యుడు చాలా కాలం నుండి తప్పించుకొని తిరుగుతున్నాడని తెలుపుతూ, పబ్లిక్ ప్రాసిక్యూటర్ బెయిలు దరఖాస్తును నిరాకరించాలని వాదించారు.

ఈ కేసును జనవరి 8 వ తేదీ వాటికి వాయిదా వేశారు.

హత్యా నేరములకై పై పలుగురు ముద్దాయిలపైన నిబంధన 25,27లం క్రింద నేరారోపణ చేశారు.

వంచాయతి గుమస్తాయైన రవ పాల్ ను చిదంబరంలో ఏప్రియల్ నెల 18వ తేదీ నాడు కత్తితో పొడిచిన కారణంగా అతడు మరునటిదినం మృతి చెందినట్లు ప్రాసిక్యూషన్ కథనం వల్ల తెలుస్తోంది.

జోగిపేటలో ఆక్రాయి 9 వేల ఆదాయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

జోగిపేట డిసెంబరు 24

జోగిపేట టౌన్ మున్సిపాలిటీ వారు గర

నాగార్జునసాగర్ ప్రాజెక్టు కేంద్రం చేపట్టాలనే అభ్యర్థనకు మొరార్జీ వ్యతిరేకత

(ఆంధ్రభూమి ప్రతినిధి)

గుంటూరు, డిసెంబర్ 25

జాతీయ పామర్ ప్రాజెక్టు నిర్మాణ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి విజ్ఞప్తిని కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ వ్యతిరేకించారు

పెద్ద ప్రాజెక్టుల విషయంలో ప్రతి రాష్ట్రం ఈ విధంగా కోరిన పక్షంలో కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టుల కన్నిటికి తగిన ధనం ఎట్లా సమకూర్చుకోగల దని ఆయన ప్రశ్నించారు

శ్రీ మొరార్జీ దేశాయ్ కొలిపారిగా గుంటూరు పంచదర్శించిన సందర్భంగా, పురపాలక సంఘ నిన్న పాయం తన పర్యటనలో పత్రికా ప్రతినిధి సమావేశమిస్తూ పై విధంగా అన్నారు.

రాష్ట్రంలో కాలువలు తవ్వటం చిన్న అవసరం. శ్రీ మొరార్జీదేశాయ్ శ్రీ కైలాం మండివిన్న ఇక్కడకు వచ్చిన సందర్భంలో ఘనంగా స్వాగతం పలికారు.

జనవరి 12 న బలిమెల ప్రాజెక్టుకు శంకుస్థాపన

ముఖ్యమంత్రి శ్రీసంజీవరెడ్డి అంతకు ముందు సభలో ప్రసంగిస్తూ ప్రధాని నెహ్రూ వచ్చే నెల 12 వ తేదీ బలిమెల ప్రాజెక్టుకు శంకుస్థాపన జరుపనున్నారని చెప్పారు. జాగర్లపూడి పామర్ ప్రాజెక్టు నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక వ్యయం భరిస్తున్న కారణంగా ఆ ప్రాజెక్టును కేంద్రం స్వీకరించాలని తాను విజ్ఞప్తి చేసినట్టు పేర్కొన్నారు

మంత్రివర్గ శాఖల నిర్వహణలో ముఖ్యమంత్రి తన కార్యభారాన్ని ఇటీవల తగ్గించుకొన్న విషయం ప్రస్తావించి తాను పత్యేక్షణకు పూనుకొన్నట్టు చెప్పారు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వం కోట్ల కొద్ది ధనవ్యయం చేస్తున్నప్పటికీ, నిమూల చూపిన అసంతృప్తి పాజాతక్రిస్తున్నదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు అందువల్ల, ప్రజలతో పాన్ని హత్యం పర్యవసుకోవడానికి తాను పై నిర్ణయం గైకొనినట్టు చెప్పారు.

సభకు అధ్యక్షత వహించిన పి.పి.సి అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య మాట్లాడుతూ, శ్రీ మొరార్జీదేశాయ్, మహాత్మా గాంధీ వల్లభాయి పటేల్ మొదలైన అగ్ర నాయకులకు విశ్వాస పాత్రుడైన సహచరుడని అన్నారు.

మునిసిపల్ చైర్మన్ శ్రీ కేశోరాలు హనుమయ్య అతిథులకు సన్మాన పత్రం సమర్పించారు.

శ్రీ మొరార్జీ ఉపన్యాసం కొనసాగిస్తూ ప్రజల విశ్వాసం చూరగొనినంత కాలం, కాంగ్రెస్ అధికారంలో కొనసాగవలసినదేనని అన్నారు దేశంలో, అధికారం చేపట్టగలిగిన మరో పజాస్వామిక పార్టీ లేకపోవడమే ఇందుకు కారణం ఇతర పార్టీలకు ప్రజాస్వామికంలో పూర్తి విశ్వాసం లేదు. పై ప్రజాస్వామికము గురించి మాట్లాడితూ, ఆ పార్టీలు నిజంగా హింసాత్మక విధానాలనే ప్రోత్సహిస్తాయని శ్రీ మొరార్జీ అన్నారు

సభకుపోలైన ప్రముఖులలో అధ్యక్షులు శ్రీ కాళి కృష్ణాచార్య, మునిసిపల్ వైస్‌చైర్మన్ శ్రీ అలపాటి వెంకట్రామయ్య ఉన్నారు

భారత వైమానికదళ ప్రధానాధికారి కైరో పర్యటన

కైరో, డిసెంబర్ 25 (పి టి ఐ)

ఐక్యఅరబ్ రిపబ్లిక్‌లో సమృద్ధాన పర్యటనకు, భారత వైమానిక దళ ప్రధానాధికారి ఎయిర్ మార్షల్ ఇంజనీర్, వచ్చే నెల 4వ తేదీన యిక్కడకు వస్తారని. విశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తోంది

దివ్యాటి సుప్రియం కమాండర్ ఫీల్డు మార్షల్ హాకేయ్ అమీర్ ఆహ్వానంపై ఐక్యఅరబ్ రిపబ్లిక్ వైమానిక కేంద్రాలను మార్షల్ ఇంజనీర్ సందర్శిస్తారు.

రిపబ్లిక్ దినోత్సవరాష్ట్ర క్రీడావారం ముగింపు

హైదరాబాద్, డిసెంబర్ 24 (ఎ. ఎస్. ఎస్)

రాష్ట్ర క్రీడలవారం ఇక్కడ ప్రారంభించి రిపబ్లిక్ దినం నాటికి సమాప్తం చేయాలని రాష్ట్రస్పోర్ట్స్ కౌన్సిల్ నిర్ణయించింది

జాతీయక్రీడల భారంతో పాటు రాష్ట్ర క్రీడల సమావేశం జరుపటానికి పూనుకున్నది ఆంధ్రప్రదేశ్ ఒక్కటే

జిల్లాలవారీగా క్రీడోత్సవాలు జరపటానికి స్పోర్ట్స్ కౌన్సిల్ ఇదివరకే రూ 50,000 మంజూరు చేసింది. రాష్ట్రస్థాయిలో క్రీడోత్సవాలు జరుపటానికి అదనంగా రు 50 వేలు మంజూరు చేయబడింది క్రీడాకారుల ఖర్చులను స్పోర్ట్స్ కౌన్సిల్ భరిస్తుంది

సిరిసిల్లాలో స్కూలు సహాయార్థం రక్తకన్నీరు ప్రదర్శనం

(ఆంధ్రభూమి విలేకరి)

సిరిసిల్లా డిసెంబరు 25

నుల్లా హైదరాబాద్ జిల్లా పరిషత్ స్కూలు సహాయార్థం ఈ నెల 22న వినిమా నటులు "రక్తకన్నీరు" నాటకం ప్రదర్శించారు నటుడు నాగభూషణం పటేల్ మణి నీత తమ పాత్రలను అత్యంత సహజతతో నటించి అశేష ప్రజల అదరాభిమానాలను పొందారు. నాటక ప్రదర్శనాని హాజరైన 8000 మంది ప్రేక్షకులు పోలైనారు ఈ నాటక ప్రదర్శనవల్ల రమారమి రు. 5000 లు వసూలై ఉంటుంది.

నైరోబీలో దెహ్లావీ దుష్ప్రచారం

కెన్యాప్రభుత్వానికి ఇండియా ఆక్షేపణ

నైరోబీ, డిసెంబర్ 25 (పి టి ఐ)

గతవారం నైరోబీలో పత్రికాగోష్ఠి జరుపుతూ కైరోలోని పాక్ రాయబారి యస్. కె దెహ్లావీ ఇండియాను నిరేతకంగా దూషించిన ఉదంతాలపట్ల భారత కమిషనర్ కార్యాలయం కెన్యా ప్రభుత్వానికి ఆక్షేపణ తెలిపింది.

అడ్డిస్ అబాబాకు బయలుదేరి వెడుతూ శ్రీమతి ఇందిరాగాంధీ నిన్న ఇక్కడ వెల్లడించారు

కెన్యాకు అతిథిగావచ్చిన విదేశీరాయబారి మరో మిత్రదేశాన్ని దూషించరాదనే అంశాన్ని భారత హైకమిషనర్ తమ ఆక్షేపణలో పేర్కొన్నట్టు శ్రీమతి ఇందిరాగాంధీ వివరించారు.

ఇండియానిలా దూషించడం దెహ్లావీకి అలవాటేనని, అలా చేసి ఐక్యఅరబ్ రిపబ్లిక్ ప్రభుత్వం చీవాట్లు తిన్నాడనీ భారత విదేశాంగ ఉపమంత్రి శ్రీ దినేష్ సింగ్ వివరించారు.

కెన్యా ప్రాతంత్ర్యోత్సవాలకు పాక్ ప్రతినిధివర్గ నాయకుడుగా దెహ్లావీ గత వారం ఇక్కడకు వచ్చారు. ఆ సందర్భంలోనే ఆయన ఇక్కడ విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ "ఇండియాలో జాతివిచక్షణ" ఉన్నందుకే పాకిస్తాన్‌ను స్థాపించవలసి వచ్చిందనీ, 1951 లోనే అమెరికాతో తాను సైనిక ఒప్పందం కుదుర్చుకొని ఇతర దేశాలు సైనిక కూటములో చేరాయనీ నిందిస్తూ ఆసియా ఆఫ్రికా దేశాలను ఇండియా దగా చేసినది అనీ అన్నారు. దెహ్లావీ ఆరోపణలు కేవలం అసత్యమని జాతివల్ల ఇండియాపై దురభిప్రాయాలు కలుగవచ్చునని శ్రీమతి ఇందిరా గాంధి వివరించారు.

నగరంలో పత్రికా విలేకరుల గిల్డ్

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 25

నగరంలోని పత్రికా ప్రతినిధులు, విలేకరులు నేడు జరిపిన సమావేశంలో "హైదరాబాద్ విలేకరుల గిల్డ్" అనే పేరుతో ఒక సంఘాన్ని స్థాపించారు

విలేకరులకు, వృత్తికి సంబంధించిన వారు కలుసుకొనే వారికి మధ్య మైత్రీభావం పెంపొందించడం, విలేకరులపై జరిగే ప్రహసనాలను అభివృద్ధిపరచడం, మొదలైన విషయాలను ఈ సంఘం నిర్వహిస్తుంది.

సమావేశంలో, గిల్డ్ నియమావళిని ఆమోదించారు. న్యూస్ ఎడిటర్లు, సబ్ ఎడిటర్లు, ప్రెస్ ఫొటోగ్రాఫర్లను అసోసియేట్ సభ్యులుగా చేర్చుకోవడానికి కల్పించారు.

శ్రీయుతులు దాసరి హనుమంతరావు (ఇన్ఫా), పి. యస్. మబ్రహ్మణ్యం (పి టి ఐ), సి. యస్. నాయుడు (ఎ. యస్. యస్.), కె. శాంతారావు (ఇండియన్ ఎక్స్‌ప్రెస్) గిల్డ్ అధ్యక్ష మండలికి ఎన్నికైనారు

కార్యదర్శిగా శ్రీ శ్యామరావు (పి టి ఐ), సంయుక్త కార్యదర్శిగా శ్రీ ఆర్. శ్రీనివాస్ (ఆంధ్రభూమి), కోశాధికారిగా శ్రీ వి. యం కుర్వే (ప్రెస్ ఆఫ్ ఇండియా) ఎన్నికైనారు.

జకార్తాకు ఆయుధాల సరఫరాను ఆపాలని బ్రిటన్ ప్రయత్నం

విఫలమైనదని జనరల్ నిసుషన్ ప్రకటన

జకార్తా, డిసెంబర్ 24 (రాయిటర్)

ఇండోనేషియాకు విదేశ ఆయుధాల సరఫరాపై బ్రిటన్ విరించ దలచిన ఆంక్షా ప్రయత్నమును విఫలం చేసినట్లు ఇవ్వాళ రక్షణ మంత్రి జనరల్ నిసుషన్ చెప్పారు.

సోవియెట్ యూనియన్, అమెరికా యుగోస్లావియా, ఫ్రాన్సు, టర్కీ, ఫిలిప్పైనులు థాయిలాండ్ దేశాల పర్యటనను ముగించుకొని వచ్చిన తరువాత జనరల్ నసుషన్ పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ పై విధంగా అన్నారు

క్రిస్మస్ వేడుకలు

(1వ పేజీ తరువాయి)

పేదు కాలువుల నిర్మాణ జరపగలమని ప్రకటించారు అయితే దక్షిణ నియమాన్ ప్రభుత్వం మాత్రం పోరాటాన్ని అరక్షణమైనా వదలించడానికి సిద్ధమై ఉన్నదని తెలిపారు.

మాస్కో, పెకింగ్ వగరాలతోని పత్రికలన్నీ దౌత్యవర్గాలవారు అవకాశం ఉన్నతలోనే ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకొన్నారు

సైప్రస్‌లో గ్రీక్, టర్కిష్ జాతుల వారి మధ్య కలహాలు నేడు స్వల్పంగా మాత్రమే కొనసాగాయి. పోప్ పాల్ మాదిరిగానే వివిధ రాజ్యాల అధినేతల సుస్థిర శాంతి, ద్విగుణీకృతవృద్ధి జరగాలని విజ్ఞప్తి చేసారు.

ఫిబ్రవరి 1,2న ఇంజనీరింగు కార్మికుల ఫెడరేషన్ సమావేశం

హైదరాబాద్ డిసెంబర్ 25 (ఎ ఎస్ ఎస్)

మెటల్, ఇంజనీరింగ్ కార్మికుల జాతీయ ఫెడరేషన్ సమావేశం హైదరాబాద్‌లో 1964వ సంవత్సరం ఫిబ్రవరి నెల 1,2, తేదీలలో జరగుతుందని పై ఫెడరేషన్ కార్యవర్గ సమావేశానికి పాత్రుడైన శ్రీ కె ఎల్. మహేంద్ర చెప్పారు

బొంబాయిలో జరిగిన ఫెడరేషన్ కార్యవర్గ సమావేశంలో సమ్మెలు, ధరలు తగ్గించాలని, కరువుభత్యమును జీవనవ్రమాణసూచికతో కలపాలని వేతనముల బోర్డునిర్మాణాన్ని కోరటానికి కార్మికులు సమరఘటితం కావాలని. ఈ లక్ష్యముల సాధనకై దేశవ్యాప్తమైన ఉద్యమాన్ని కొనసాగించాలని నిర్ణయించారు.

కరువుభత్యము, వేతనముల పెంపుదల, బోనస్‌కోరుతూ దేశంలోని వివిధ రాష్ట్రాలలో ఇంజనీరింగు కార్మికులు పోరాటం జరుపుతున్నారు

దేశంలో ఇంజనీరింగు కార్మికులసంఖ్య 12 లక్షలకు పైబడివున్నది ఇంత పెద్ద సంఖ్యా బాహుళ్యంగల వర్గ సమస్య ఇది ఒక్కటే కాని వీరికి యిప్పటికీ వేతనముల బోర్డు నియమిత కాలేదు వస్త్రములు, సిమెంటు చక్కెర ఇనుము, ఉక్కు పరిశ్రమలకు వేతనములబోర్డులు నెలకొల్పబడినవి.

13 వేల ఇంజనీరింగు విద్యార్థులకు నిర్బంధ సైనిక శిక్షణ

న్యూఢిల్లీ డిసెంబర్ 25 (పి టి ఐ)

వచ్చే విద్యా సంవత్సరం నుండి దేశంలోని వివిధ ఇంజనీరింగు కాలేజీలలో, మొదటి సంవత్సర విద్యార్థులు రమారమి 13,000 మంది ఎన్ సి సి నిర్బంధపై సైనిక శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటారు ఈ తరగతులలోని మొత్తం విద్యార్థుల సంఖ్య 30,000 వీరిలో దాదాపు 17 000 మంది యిదివరకే ఎన్ సి సి శిక్షణ పొందారు

గత జూలై మాసంలో దృశకాయులైన కాలేజీ విద్యార్థులందరికీ సైనిక శిక్షణను నిర్బంధంగా విధించివప్పుడు ఇంజనీరింగు విద్యార్థులందరికీ ఈ కార్యక్రమంలో స్థానం కలిగించటానికి వీలు కలుగలేదు సాంకేతిక పరికరములవల్ల సాంకేతిక యూనిట్లు నెలకొల్పటానికి వీలు లేకపోయింది.

మధిరలో గ్రామలక్ష్మి శిక్షణ శిబిరం

(ఆంధ్రభూమి విలేకరి)

మధిర డిసెంబర్ 24

స్థానిక పంచాయతీ సమితి బ్లాక్ ఆధ్వర్యం క్రింద ఇక్కడ ఇటీవల గ్రామలక్ష్మి శిక్షణ శిబిరం నిర్వహించబడింది. పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ డి. వెంకయ్య ఎం. ఎల్. ఎ శిబిర ప్రారంభోత్సవం జరిపారు బ్లాక్ డెవలప్‌మెంటు అధికారి శ్రీ ఇతమదుల్లా శిబిరంలో శిక్షణ పొందుతున్న వారికి స్వీయ కర్తవ్యాన్ని ప్రబోధించారు వైద్య శాఖాధికారి శ్రీ కె విద్యాసాగర్ కొన్ని ప్రదర్శనలు జరిపారు శ్రీ పి. సుబ్రహ్మణ్యం. శ్రీ కె. ఆనందరాము, శ్రీ ఎ వెంకటేశ్వరరావు శ్రీ పాపారావు శ్రీ ఎ. వి. ఆంజనేయులు, శ్రీ పి. బ్రహ్మానందం, మధిర శ్రీ ఎట్రాన్సన్ అధికారులు, తదితర శాఖోద్యోగులు పాల్గొన్నారు. మహిళా మండలి తరపున శిక్షణ పొందిన వారికి శ్రీమతులు జి. లక్ష్మి కె. వరలక్ష్మి సందర్భ సమర్పణ చేశారు.

హెచ్.ఎస్.సి. పరీక్షలకు ఫీజు చెల్లించేందుకు తుదిగడువు

హైదరాబాద్ డిసెంబర్ 24

హెచ్. ఎస్ సి హయ్యర్ సెకండరీ (మల్టి పర్పస్) పరీక్షలు (తెలంగాణా పాంతం) ప్రయివేటు విద్యార్థులు దరఖాస్తు పత్రాలను పరీక్ష రుసుమును చెల్లించే ఆఖరు తారీకు 1963 డిసెంబరు 30 తేదీ ఆలస్యపు రుసుము లేకుండా, 1964 జనవరి 6వ తేదీ ఆలస్యపు రుసుముతోను నిర్ణయించబడింది పై తారీకులు ఆలస్యపు రుసుము లేకుండా 1964 జనవరి 10వ తేదీ వరకూ. ఆలస్యపు రుసుముతో 1964 జనవరి 16 తేదీవరకు పొడిగించబడ్డాయి

శాంతి యాత్రికులకు చైనా అనుమతి నిరాకరణ

జయప్రకాశ్ వ్యాఖ్య

పర్వోదయపురి (రాయపూర్) డిసెంబర్ 25 (యు ఎస్ ఐ.)

పెకింగ్ మైత్రి యాత్రా బృందానికి తాను అధ్యక్షుడుగా ఉన్న కారణంగా చైనాలో ప్రవేశించడానికి అనుమతించలేదని చైనా ప్రభుత్వం తెలిపిందని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నిన్న ఇక్కడ తెలియజేశారు

టిబెట్ పైన చైనా దురాక్రమణ చేసిందని తాను చేసిన ప్రకటన చైనాకు అత్యంతరకరంగా ఉండటం, ఏమైనప్పటికీ టిబెట్ పై చైనా దురాక్రమణ చేసిన మాట వాస్తవమేనని తన అభిప్రాయం బాటికి నేటికీ అదేనని శ్రీ జయప్రకాశ్ అన్నారు

అస్సాం తదితర ప్రాంతాలలో సాయుధ్రవల్ల సత్ప్రభావాలు కలిగాయని ఆయన అన్నారు

కార్మికులు పొదుపు ఉద్యమంలో పాల్గొనేటట్లు నచ్చచెప్పాలి

ట్రేడ్ యూనియన్ నాయకులకు శ్రీమతి సదాలక్ష్మి విజ్ఞప్తి

హైదరాబాదు, డిసెంబరు 25 (ఎ. ఎస్ ఎస్)

నిన్న సాయంత్రం కార్మికరియట్ కమిటీ హాలులో సమావేశం జరిపిన సమావేశంలో పరిశ్రమలలో పొదుపు చేయవలసినవసరాన్నిగురించి ప్రభుత్వ, పబ్లిక్ రంగాలలోని వివిధ పరిశ్రమల ట్రేడ్ యూనియన్ నాయకులకు దేవాదాయాల మంత్రి శ్రీమతి టి ఎస్. సదాలక్ష్మి విజ్ఞప్తి చేశారు జీతాలమందిని పొదుపు చేసే పథకంలోకు చేయడంలో కార్మికుల సహకారాన్ని కోరే విషయంలో చర్చించే నిమిత్తం ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది

రెవెన్యూ బోర్డు ప్రథమ పత్యుడు శ్రీ కె. ఎస్. అనంతరామన్. అర్థగణాంకపు శ్రీ ముత్తుస్వామి, లేబర్ కమిషనర్ శ్రీ భారత్ చంద్ ఖన్నాకూడా ఈసమావేశానికి హాజరైనారు.

ప్రభుత్వరంగంలోని 10 సంస్థలకు ప్రయివేటు రంగంలోని 25 సంస్థలకు ఈ పథకం వర్తిస్తుంది ఈ 38 సంస్థలలో ఒక లక్షమందికి పైగా పనిచేస్తున్నారు కాని ఇంతవరకు పత్రిభుత్వరంగంలో 8 సంస్థలు, ప్రయివేటు రంగంలో 16 సంస్థలలో ఈ పథకం అమలుజరుగుతున్నది.

ఐ. ఎన్. టి. యు సి. తరపున శ్రీయుతులు జి వెంకటరెడ్డి, సదాశివ్ ఖాన్ అమీర్ ఖాన్ బర్మన్ హాజరుకాగా ఎ పి టి యు సి, మజ్దూర్ సంఘాల తరపున ఎవరూ ఈ సమావేశానికి హాజరు కాలేదని తెలుస్తున్నది

ఆంధ్రప్రదేశ్‌లోని 6 కేంద్రప్రభుత్వ సంస్థలలోను ఒక్క హిందుస్థాన్ షిప్ యార్డ్ లోమాత్రమే 1962వ సంవత్సరం అనవరిలో ఈ పథకం అమలుజరిగింది. కాని ఇందులో 47 మందిమాత్రమే చేరారు.

వరంగల్‌లోని ప్రాగాటూల్స్ కార్పొరేషన్ లో 1962వసంవత్సరం ఫిబ్రవరిలో అమలు జరిగిన ఈ పథకంలో 122 మంది మాత్రమే చేరారు. సింగరేణి కాలరీలలో 1963వ సంవత్సరంలో ఈ పథకం అమలు జరిగింది కాని ఇంతవరకు 15 మంది మాత్రమే ఇందులో చేరారు. ఈ మధ్యకే స్థాపించబడిన సింథెటిక్ డ్రగ్ ప్రాజెక్టులో 60 మంది ఈ పథకంలో చేరారు.

నిజామ్ సుగర్ ఫ్యాక్టరీ కంపెనీలో 600 మంది సేవింగ్స్ పథకంలో చేరారు. కామారెడ్డిలోని ప్రభుత్వ ఆల్కహాల్ ఫ్యాక్టరీలో 50 మంది సేవింగ్స్ పథకంలో చేరారు.

రోడ్డు రవాణాకార్పొరేషన్‌లోమా హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌లోమా ఉస్మానియా యూనివర్సిటీలోమా ఈ పథకం అమలు జరుగుతున్నది.

ఆదిలాబాదులోని పటేల్ సుల్తాన్ టొబాకో ఫ్యాక్టరీలోమా, వరంగల్‌లోని అజంజాహి మిల్స్‌లోమా, మట్ కేర్ లోని బ్రూక్ బాండ్ తే కంపెనీలోమా ఈ పథకం అమలులో అభివృద్ధి కాగలేదు,

నెల్లిమర్ల, చిట్టివలస లలోని జనపనార పరిశ్రమలలోమా, కాకినాడలోని చెక్ పైల్ పరిశ్రమలోమా, అనంతపూర్‌లోని స్పిన్నింగ్ మిల్స్‌లోమా గుంటూరులోని పొగాకు ఫ్యాక్టరీలలోమ. ఇతర ప్రాంతాలలోని వివిధ ఆయిల్, పంచదార మిల్లులలోమా ఈ పథకం అమలు జరగలేదు.

ఈ పథకాన్ని అమలు చేయడానికి అవసరమైన పోస్టల్ వసతులు, ఈ పథకాన్ని గురించిన వివరాలు సేవింగ్స్ సర్టిఫికేట్లను సరఫరా చేయగలదని, ఈ పథకాన్ని అమలు చేసిన సమయంలో మేనేజిమెంటు కాని, వర్కర్ల యూనియన్ లుగాని పొదుపు మొత్తాలపై ఒకశాతం వడ్డీలు తీసుకొనడానికి అడ్డులు కాగలరని శ్రీమతి సదాలక్ష్మి చెప్పారు.

మలయా, సింగపూర్‌లకు తిరిగి మామూలుగా తంతి తపాలా సౌకర్యాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 25 (యు.ఎస్.ఐ)

మలయా - సింగపూర్లకు తంతి రవాణా సౌకర్యాలు తిరిగి యథావిధిగా కొనసాగుతున్నాయని విదేశ జాతీయ వార్తా వ్యవస్థ డైరెక్టర్ జనరల్ ప్రకటించారు.

చిన్న మొత్తాల పొదుపు దేశ ఆర్థికాభివృద్ధికి ముఖ్యమైన ప్రాతిపదిక

శ్రీ టి. టి. కృష్ణమాచారి ఉద్ఘాటన

బొంబాయి డిసెంబర్ 25

దేశ ఆర్థికాభివృద్ధికి చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం ప్రాతిపదిక అని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి టి కృష్ణమాచారి నేడు ఇక్కడ అన్నారు చిన్న మొత్తాల పొదుపుపై పదమ్సు ప్రారంభిస్తూ ఆయన పై విధంగా అన్నారు కొనసాగుతులలో పంచవర్ష కేంద్రీకరణకు వారి చాలని కూడా ఆయన అన్నారు

వివేకానంద విగ్రహ స్థాపనలో నెహ్రూ సహాయానికి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబర్ 25

కన్యాకుమారిలో స్వామి వివేకానంద విగ్రహాన్ని ప్రతిష్ఠించడానికి తోడ్పడవలసిని దిగా మూడు వందల మంది పార్లమెంటు సభ్యులు ప్రధాని శ్రీ నెహ్రూకు శ్రీ కె కామరాజ్‌కు విజ్ఞప్తి చేశారు.

బుద్ధుడు కూర్చున్న బోధివృక్ష పుణ్యక్షేత్రమైనట్లే స్వామి వివేకానంద ధ్యాన నిమగ్నుడైన కూర్చున్న శిలపై ఎల్లకాలాలకు స్ఫూర్తిగానూ ఉండగలదని అక్కడ స్వామీజీ విగ్రహాన్ని ప్రతిష్ఠించవలసిన శ్రీ మన్నారాయణ్ పద్మనాభన్ అధ్యక్షతన గల విగ్రహ ప్రతిష్ఠాపన సంఘానికి అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తిదారులు కోరారు.

సికింద్రాబాద్‌లో ఆరుబయలు థియేటర్ నిర్మాణానికి మంత్రిహామీ

సికింద్రాబాద్ డిసెంబర్ 25

బ్యాన్ బాట్ కళాకారుల దళి వార్షికోత్సవం స్థానిక పై యం. సి. ఎ. లో సోమవారం పాయంత్రం జరిగింది. మంత్రి శ్రీ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య. ప్రారంభోపన్యాసం చేశారు కాంగ్రెస్ పత్యులు శ్రీ వి. రామారావు అధ్యక్షత వహించారు.

సికింద్రాబాద్‌లో ఆరుబయలు థియేటర్ నిర్మించటానికి తగిన కర్తవ్యాలు తీసుకోవలసిందిగా, కార్యదర్శి తన నివేదికలో మన్విని కోరారు.

సికింద్రాబాద్‌లో ఆరుబయలు థియేటర్ నిర్మాణానికి తగిన కృషి చేయగలనని మంత్రి తన ప్రారంభోపన్యాసంలో వాగ్దానం చేశారు.

కొత్తగూడెంలో సంగీత శిక్షణ విద్యాలయం స్థాపనకు నిర్ణయం

(ఆంధ్రభూమి విలేకరి)

కొత్తగూడెం డిసెంబర్ 25

కొత్తగూడెం సంగీత ప్రియుల సమావేశం డాక్టర్ కె. హనుమంతరావు అధ్యక్షతన జరిగింది

సంగీతంలో అభిరుచిగల విద్యార్థులకు శిక్షణ యివ్వడానికి "సంగీతశిక్షణ విద్యాలయాన్ని" స్థాపించడానికి నిర్ణయించారు.

శ్రీ పై రామచంద్రరావు కైర్డన్ గను, శ్రీ హెచ్ కె హకీమ్ కార్మికదర్శి గను, శ్రీ వంకా వెంకటేశం కోశాధికారగను శ్రీయుతులు డాక్టర్ హనుమంతరావు, ఫిరాయి రాజ్ ఎ పి. జి వాయర్, జి జాల్ రాజ్, పత్యులుగను ఎన్నికైనారు.

లారీ ప్రమాదంలో పిల్లవానికితీవ్రగాయాలు

(ఆంధ్రభూమి విలేకరి)

కొత్తగూడెం, డిసెంబర్ 25

స్థానిక పోస్టాఫీసు దగ్గర, స్కూలుకు వెళ్ళే ఆరు సంవత్సరాల పిల్లవాని మీదికి మంచి లారీ వెళ్ళగా, ఆ పిల్లవానికి తీవ్రగాయాలు తగిలాయి ఆ పిల్లవానిని బొగ్గు గనుల ఆసుపత్రిలో చేర్చించారు. ఈ పిల్లవాడు, స్థానిక కార్మిక నాయకుడు శ్రీ రామిరెడ్డి పుత్రుడని తెలుస్తోంది.

తొలగించిన కాశ్మీర్ అధికారుల రిట్ పిటిషన్

జమ్మూ, డిసెంబర్ 25 (యు ఎస్.ఐ)

ఇటీవల జమ్మూ కాశ్మీర్‌లో ఉద్యోగాల నుండి వర్తమాన కాలం పూర్తి కాకముందే బర్తరఫ్ చేయబడిన 97 మంది ప్రభుత్వ ఉద్యోగులలో 22 మంది పెట్టిన కొన్ని రిట్ పిటిషనును జమ్మూ కాశ్మీర్ హైకోర్టు న్యాయమూర్తులు శ్రీ యస్ యం యస్ అలీ, శ్రీ కె యస్ భట్‌లతో కూడుకొన్న డివిజన్ బెంచి విచారణకు స్వీకరించింది

సుప్రీమ్‌కోర్టు న్యాయవాది శ్రీ వీర్ సేవ్ సాహనీ పిటిషన్ దాఖలు చేశారు

భారత రాజ్యాంగం 125 సెక్షన్ కింద పదవి రియాయితీకు విస్తరించిన అధికారాలు రాజ్యాంగం ఉద్ఘాటనంలోని అంశాలకు లోబడి ఉంటుందని ఆయన వాదించారు.

రైల్వేమంత్రికి మజ్దూర్ సంఘసభ్యుల విజ్ఞాపన

హైదరాబాద్ డిసెంబర్ 25

రైల్వేశాఖ కేంద్రమంత్రి శ్రీ హెచ్ సి. దాసప్పను సెంట్రల్ రైల్వే మజ్దూర్ సంఘ ప్రతినిధులు హైదరాబాద్ రైల్వే స్టేషన్‌లో సందర్శించి ఒక విజ్ఞాపన పత్రం సమర్పించారు.

వైద్యశాఖను అభివృద్ధి చేయటానికి తోడ్పడాలని స్టోర్సు శాఖలో ఇనుప తుక్కు వసూలుచేయడిపోను నెలకొల్పాలని, జక్కనులలో ఉపడిపోలను పూపించాలని ఈ విజ్ఞాపన పత్రంలో అభ్యర్థించారు

భూమి అమ్మకానికి

తప్పల్ జిల్లా లం. 3-322, నెంబరుగల భూమిలో 700 చ. గ. గాని లేక 800 చ గ. అమ్మబడును. నీరు కరెంటు వసతి కూడా పుష్కలి పలయువారు శ్రీ కాళీ రెడ్డి మున్నపుడుకాణం, తప్పల్ జిల్లా చిరునామాతో సంప్రదించ వలెను.

(ఆర్. 1138)

ప్రకటన

ఇందుమూలముగా అందరికీ తెలియజేయడమేమనగా, కాళ్లయిటయిన శ్రీ వి ఎమ్ సత్యార్థి (తండ్రి మహమద్ అబ్దుల్ అజీజ్), శ్రీమహమద్ హనీఫ్ ఖాన్ సుంచి (తండ్రి మహమద్ ఇస్మాయిల్ ఖాన్) 550 చదరాల భూమిని కొనదలచి ఒక ఒప్పందం చేసుకున్నారు వరంగల్ జిల్లా కొయగూడ రామచంద్రపురంలోని సీ. నే. అబ్దుల్ ఖాన్‌గారి ఎస్టేటు మాక్రుళా విభాగంలో 705 చదరాలలో ఈ 550 చదరాలు ఈయన వాటాగా వచ్చినవి కాళ్లయిటయిన వీటిని తమ అధీనంలో ఉంచుకున్నారు ఈ ఆస్తివిషయంలో శ్రీ వహీద్ హుస్సేన్ ఖాన్ మరియు శ్రీమతి సుఫియా బాటూన్ కోర్కెం కలిగిఉన్నట్లు తెలియవచ్చింది, ఈ ఆస్తిపై వ్యవహరించడానికి వారికి ఎంతమాత్రం అధికారంలేదు ఈఆస్తి విషయంలో వీరికో ఎవరైనా వివిధమైన వ్యవహారం జరిపినా అందుకు వారే బాధ్యులగుదురని, ఈ ఆస్తి కాళ్లయిటుకున్న హక్కులకు ఎటువంటి వ్యవహారంవల్ల నైనా భంగం కాబట్లదని ఇందుమూలముగా ప్రకటించడమైనది

(సం) కె. వి సత్యనారాయణ
11-6-812 రెడ్‌హిల్స్ అడ్వొకేట్
హైదరాబాద్

(ఆర్. 1134)

బహిరంగ ప్రకటన

శ్రీ శ్రీశైల మల్లికార్జున విలేజ్ ఇండస్ట్రీస్ ఎసోసియేషన్, యర్రగూడూరు బి పి ఓ, నంద్యాల కొట్టూరు కాలూకా, కర్నూలు జిల్లా మరియు శ్రీ గాయత్రీదాది అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ ఎసోసియేషన్ నల్లిగాయపల్లి, కమలాపురం కాలూకా, కడపజిల్లా అనే పేర్లతో ఆరంభించబడిన యే సంస్థలకు పత్యులు అయినబిలిటిని పరిమితం చేస్తూ, ఆ పేర్లకు "లిమిటెడ్"గాని లేక "ప్రయివేట్ లిమిటెడ్" అనిగాని పదాలను చేర్చకుండా కంపెనీగా రిజిష్టరు చేసుకోవచ్చునని ఆదేశిస్తూ లైసెన్సును ఇవ్వవలసినదిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి 1956 కంపెనీల చట్టంలోని 25వ సెక్షన్ క్రింద ఒక దరఖాస్తు సంబంధిపదని ఇందుమూలముగా ప్రకటించడమైనది

ఈ సంస్థలన్నీ దిగువ పేర్కొన్న విధంగా వున్నాయి:

1) ఆరోగ్యప్రదమైన పొదుపైన ఖాదీ, గ్రామ పరిశ్రమలకోసం అందరికీ సమానమైన అవకాశాలు కల్పించడానికి అటువంటి కార్యక్రమాలలో పత్రికలు అధికసంఖ్యలలో పాల్గొనడానికి సహాయం చేయడానికి ఖాదీ గ్రామపరిశ్రమల ప్రచారం ప్రత్యేక లక్ష్యంగా పెట్టుకుని ఆ పాత్ర శాలలో నిర్వోదయ విధానాన్ని ప్రచారంచేయడం.

2) ఆరంభించదలచిన ఈ కంపెనీ చిత్తు నియమావళి కాపీని పైన తెలిపిన చిరునామాలో చూసుకోవచ్చును

3) ఈ దరఖాస్తు పరిశీలనపైన ఏ సంస్థకయినాగాని కంపెనీయిన

లకోనియా నౌకలో ప్రమాదానికి కారణాలు

పుణాలో డిసెంబర్ 25 (ఎ పి)

అట్లాంటిక్ మహాసముద్రంలో అగ్ని ప్రమాదానికి గురైదగ్ధమైన పౌరాణికపుంది పాణభయంతో బోటులో పారిపోవడానికి పోటీ పడ్డారని లకోనియా నౌక నుండి సురక్షితంగా ఒడ్డుకు చేరినవారు నిన్న ఇక్కడ ఆరోపించారు. కర్మకు శిక్షణ లేకుండా పిల్లలు ప్రవర్తించిందని ప్రాణరక్షణకై పంపిన బోట్ల ద్వారా ఒడ్డుకు చేరడానికై కొనవలసిన జాగ్రత్తలను కూడా ఉల్లంఘించారని అమెరికా బ్రిటిష్ ప్రయాణీకులు పెక్కు మంది అన్నారు.

ఈ నౌకలోని 1836 మందిలో మూడవ వంతు మందికి ఒకరికొప్పున మరణించడమూ జాడ తెలియకపోవడమూ జరిగిందని,

ఈ ప్రమాదంపై సమగ్రంగా దర్యాప్తు జరిపించాలని ప్రయాణీకులు కోరుతున్నారు అయితే ఈ బాధ్యత గ్రీకుప్రభుత్వానిదని బ్రిటిష్ రవాణా అధికారులు అన్నారు ఈ సంఘటనలపై వ్యాఖ్యానించడానికి గ్రీకు నౌకాయానసంస్థ ప్రతినిధి నిరాకరించారు ప్రమాదం సంభవించే పక్షంలో ప్రాణరక్షణకు ఉపయోగించుకునే బోట్లు సరిగానే ఉన్నాయని ఆయన అన్నారు

ఈ బోట్లను ప్రయాణికులే ప్యాడిల్స్ సరదుతో నీటిలోతగానిబ్బందిలో క్రమశిక్షణ లేకుండా పోయినదని ఒకరు ఆరోపించారు.

ప్రమాదకారణం

నౌకలోని మంగలిపావులో 'పార్టీ-సర్క్యూట్' అయినందువల్ల నే ఈ ప్రమాదం జరిగినదని ఆ రెస్టరంటే వాణ్ణి నౌకకు చెందిన పుణాల్ ఎడిట్లు తెలిపారు ఆ నౌకలోని ప్రయాణికులే ప్రమాదానికి కారణమని తెలిపారని వారు అన్నారు.

76 మంది మరణం

ఈ ప్రమాదంలో 76 మంది మరణించి ఉంటారని గట్టిగా చెప్పవచ్చని గ్రీకు నౌకా సంస్థ ప్రతినిధి లండన్‌లో అన్నట్లు ఎ.ఎఫ్ పి విలేకరి వాస్తున్నారు

కామరాజ పథకం నిష్ఫలమైనదని షాఖోల్ అభిప్రాయం

బొంబాయి డిసెంబర్ 25 (పిటిఐ)

అత్యవసర విధానం పదిలంచేసినంత మాత్రమున తాను ప్రధానితో మాటి మాటు పాత్రు పరిశీలిస్తున్నానని శ్రీ యస్. కె. పాటిల్ నిన్నఇక్కడ ప్రకటించారు.

తటస్థ విధానం పనికి రాదేనని, బ్రిటన్ అమెరికాలు కూడా ఈ విధానాన్ని అవలంబించ దేనుకోవడం ప్రళయ పిందడం ప్రారంభించాయని తెలుపుతూ కాంగ్రెసు పార్టీని "కుడి" "ఎడమ" వర్గాలుగా చీలకపే ప్రయత్నాన్ని ఆయన నిశితంగా ఖండించారు

కంట్రోళ్ల ద్వారా ఆశయసాధనకు పిలుస్తున్నప్పుడు జాతీయ కరణ అవసరమని బ్రిటన్‌లో లేబర్ పార్టీ సభ్యుడంటే అతను జాతీయుడుగా ఉంటాడు కాని ఇండియాలో మట్టుకు అదే అభిప్రాయాన్ని వ్యక్తపరచే వ్యక్తి మితవాదిగా పేరు పొందుతాడని అన్నారు

ప్రెస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆనే మాతన సంస్థకు పారంభోత్సవం తెలుపుతూ శ్రీ పాటిల్ పై విధంగా అన్నారు

కామరాజ పథకం కింద పదవి విరమణ చేసిన వారు చేస్తున్న పనులేమిటో పరిశీలించడానికి భూతద్దం శాశ్వతంగా పనికి ఉపయోగిస్తుందని. అయితే తనకు మాత్రం లేకపోయినా పని ఉందని ఆయన అన్నారు పథకాన్ని అమలు పరచి మూడు మాసాలు గడిచినా ఇంతవరకు పొందిన దేమీ లేదని, ఏం పొందిందాలో మీరే ఊహించాలని ఆయన అన్నారు

రక్షణ పాటవాన్ని పెంపొందించుకోవడానికి సంబంధించినంత మటుకు అత్యవసర పరిస్థితి కొనసాగవలసిందేనని పై పా కేవలం ముక్కర ప్రభుత్వమని ఆయన అన్నారు.

గోవా విలీనం పై పదేళ్ళ అనంతరం జనవాక్య సేకరణ

శ్రీ యస్. కె. పాటిల్ సూచన

బొంబాయి డిసెంబర్ 24 (పి.టి ఐ)

విలీనం సమస్యపట్ల పై భరి పరిఅయి కలే అయినా తల్లి తండ్రిలేని "దిక్కులేని శిశువు" అయిన కారణంగా గోవాలో కాంగ్రెసుకు ఓటమి సంభవించిందని శ్రీ యస్ కె. పాటిల్ అన్నారు.

గోమాంతక్ విజయాన్ని విలీనసమస్య పై ప్రజల తీర్పుగా చెప్పలేదని శ్రీ పాటిల్ అన్నారు

10 సంవత్సరాల అనంతరం ఈ పాంత. భవిష్యత్తు నిర్ణయానికై జన హేళ్య పేరణ జరపాలని కొద్దిపాటి పాంతంలో పెద్దపెట్టి విర్య పాణ పాధ్యమే అని శ్రీ పాటిల్ అన్నారు.

నాసర్, చౌఎన్-లై సంయుక్త ప్రకటనపట్ల ఢిల్లీ సంతృప్తి

కొలంబో ప్రతిపాదనల గురించి ప్రస్తావన

న్యూఢిల్లీ, డిసెంబర్ 25 (పి టి ఐ)

కొలంబో సమావేశం ప్రారంభించిన శాంతి యత్నాల ప్రస్తావన సంయుక్త ప్రకటనలో స్పష్టంగా పేర్కొనడం చూస్తే ఐక్యఆరబ్ రిపబ్లిక్ మరియు చైనా మార్పుదానికి కారణమైన యత్నాలు ఫలించలేదని తెలుస్తూ పేర్కొన్నదని కొలంబో సమావేశంలో ప్రారంభమైన శాంతి యత్నాల ఫలితమే కొలంబో ప్రతిపాదనలని విదేశాంగశాఖ ప్రతినిధి పేర్కొన్నట్టు వివరించారు

పెసిడెంట్ నాసర్ పైనా వాయకుని ఒత్తిడులకు లొంగలేదని కూడా ఆయన అన్నారు

చర్చల అవతరణ చౌఎన్-లై చేసిన ప్రకటనవల్లకూడా శ్రీ నాసర్ ఆయనకు లొంగిపోలేదన్న విషయం స్పష్టపడినదని విదేశాంగ ప్రతినిధి అన్నారు

సంయుక్త ప్రకటనలో రెండవ పాయింటు గా సమావేశం ప్రస్తావన లేకుండా ఉండడాన్ని ఇక్కడ ప్రభుత్వ వర్గాలు గమనించాయి

కాండంగ్ దేశాలలో అధికస భ్యాకదేశాలు రెండవ కాండంగ్ సమావేశం ఏర్పాటు చేయగోరే పక్షంలో ఇండియా కూడా సమావేశంలో పాల్గొనగలదు

పనాగఢ్ వద్ద ప్రధానికి వీడ్కోలు

పనాగఢ్, (పశ్చిమ బెంగాల్) డిసెంబర్ 25 (పి టి ఐ)

కాంతినికేతన్ సందర్శన కార్యక్రమాన్ని ముగించుకొని ప్రధాని నెహ్రూ నేటి ఉదయం లండాయి వెళ్ళారు

విశ్వభారతి యూనివర్సిటి వైస్ ఛాన్సలర్ శ్రీ ఎస్ ఆర్ దాస్ పనాగఢ్ విమానాశ్రయం వద్ద ప్రధానికి వీడ్కోలు చెప్పారు.

నాగపూర్ రాముగ్గురు పారిశ్రామిక వేత్తల అరెస్టు

బ్యాంకు మోసగించారని ఆరోపణ

నాగపూర్, డిసెంబర్ 25 (పి టి ఐ)

విదర్భలో పారిశ్రామిక వేత్తలైన సేట్ పరసి గోదాస్ మోర్ సేట్ దుర్గా ప్రసాద్ పరాఫ్‌లను, నాగపూర్ బ్యాంకునకు పూర్వం జనరల్ మేనేజరుగా ఉన్న శ్రీ ఎస్. ఎం భూతను నిన్నటి దిన మహారాష్ట్ర పోలీసులు భారత శిక్షాస్మృతి సెక్షన్ 409 84 క్రింద అరెస్టు చేశారు అటుపిమ్మట వారిని మేజిస్ట్రేటు ఎదుట హాజరు పరచగా ఆయన వారిని తెలుగులపై విడుదల చేశారు

సేట్ పరసి గోదాస్ మోర్ సేట్ దుర్గా ప్రసాద్ కొన్ని సంవత్సరాల క్రితం రిజర్వుబ్యాంక్ యొక్క అనుమతి ముందుగా పొందకుండా నాగపూర్ బ్యాంక్ నుండి కొంత ద్రవ్యమును తిరిగి తీసుకొన్నదుకు వారిపై నేరారోపణ చేశారు అప్పుడు నాగపూర్ బ్యాంకునకు సేట్ పరసి గోదాస్ మోర్ డైరెక్టర్లలో ఒకరు

అస్సాం అసెంబ్లీ ఉపఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి గెలుపు

కలకత్తా డిసెంబర్ 25 (యు.పి ఐ)

కాంగ్రెసు అభ్యర్థి శ్రీ అరుణ్ కుమార్ మైత్రా నిలిచిన అసెంబ్లీ ఉపఎన్నికలలో తమ ప్రత్యర్థి శ్రీ ప్రేమ్ ధప్పాను (గోర్కాలీగు) 1942 ఓట్ల మెజారిటితో ఓడించారు

డిసెంబర్ 22వ తేదీనాడు ఉప ఎన్నిక జరిగింది

ఓట్ల వివరములు:- శ్రీ అరుణ్ కుమార్ మైత్రా (కాంగ్రెస్) 15 148 ఓట్లు శ్రీ ప్రేమ్ ధప్పాను గోర్కాగు 6 211, శ్రీ సంతోష్ కుమార్ బెనర్జి ఫార్వర్డ్ బ్లాకు 3 924 శ్రీ భారతుజ్ జామాన్ 3.171 వివరి ఇద్దరు అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయినారు

నిలిచిన ఉపఎన్నికకు నలుగురు అభ్యర్థులు పోటీ చేశారు

నిలుగురి నియోజకవర్గంలో కాంగ్రెసు సభ్యులు శ్రీ జగదీశ్ భట్టాచార్య మృతివల ఈ స్థానం ఖాళీ అయింది రాష్ట్ర అసెంబ్లీ ఉపఎన్నికలలో శ్రీ అరుణ్ మైత్రా గెలుపువల్ల కాంగ్రెసు తన స్థానాన్ని తిరిగి గెలుచుకున్నది.

శ్రీమతి ఇందిరాగాంధీ అద్దీస్ అబాబారాక

అద్దీస్ అబాబా, డిసెంబర్ 25 (ఎ ఎఫ్ పి)

ఇథియోపియాలో ఐదురోజులపాటు అధికార పర్యటన చేయడానికి శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడకు వచ్చారు.

బీహార్ సోషలిస్టుపార్టి మహాసభలో గలభా

పాట్నా డిసెంబర్ 25 (పి టి ఐ)

ఆవేశాలు ఒకరికొకరు తిట్టుకోవటాలు, ముష్టియుద్ధాలకు తలపడగల మన్న బెదిరింపులు వాకౌట్ లతో, బీహార్ సోషలిస్టుపార్టి వార్షిక సమావేశం నేడిక్కడ ప్రారంభమైనది

ప్రతినిధుల సమావేశంలో పార్టి చైర్మన్ శ్రీ ఉపేంద్రనాథ్ అధ్యక్షోపన్యాసంచదువుతున్న సమయంలో యీ కలకలం బయలుదేరింది

పార్టి కార్యక్రమాన్ని వర్గంపై శ్రీ రామమనోహర్ లోహియా ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానాన్ని ముందు పరిశీలించాలని ఒక్కొక్క ప్రతినిధి లేచి డిమాండ్ చేయటం ప్రారంభించారు. కొంత సేపటి తరువాత సమావేశాన్ని వాయిదా వేయ్యాలని కోరుతూ కొందరు సభ్యులు నినాదాలు చెయ్యటం ప్రారంభించారు.

సుమారు 60 మంది సభ్యులు నిరసన తెలియజేస్తూ వాకౌట్ చేశారు సుమారు 15 నిముషాల తరువాత వారు తిరిగి సమావేశానికి హాజరైనారు

ఆ తరువాత చైర్మన్ మళ్ళీ సమావేశ కార్యక్రమాలను ప్రారంభించగా సభ్యులు ఎలుగెత్తి అరుస్తూ కేకలు, కూతలు ప్రారంభించారు. అత్యవసర పరిస్థితి కొలగించాలని ప్రవేశపెట్టిన తీర్మానాలు అనుకూలంగా కొందరు సభ్యులు చేసిన ప్రసంగాలు యీ గలభాలో వినిపించకుండా పోయాయి

పార్టి నియమావళిని సవరించి యీ అవిశ్వాస తీర్మానం సవ్యంగా లేదని తెలుపుతూ, చైర్మన్ శ్రీ వర్మ అవిశ్వాస తీర్మానాన్ని తోసివేశారు

సమావేశంలో గలభామరీ తీవ్రరూపం దాల్చగా చైర్మన్ సమావేశాన్ని వాయిదా వేశారు.

బర్వాన్ ఉప ఎన్నికలో శ్రీ ఛటర్జీ విజయం

కాంగ్రెస్ ఓటమి

బర్వాన్, డిసెంబర్ 24 యు ఎస్. ఐ)

బర్వాన్ పార్లమెంటరీ నియోజక వర్గం నుండి లోక్ సభ స్థానానికి ఈ నెల 22 వ తేదీన జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించి ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ యస్. పి. ఛటర్జీ గెలుపొందారు

మైసూర్ శాసన సభ్యుల నిరాహారదీక్ష విరమణ

బెంగుళూరు, డిసెంబరు 25 (పి. టి ఐ)

విద్యార్థుల అభ్యర్థనలపై ప్రభుత్వం నిర్ణయం ప్రకటించేవరకు ఎదురుచూడమని స్నేహితులు సలహా చెప్పినప్పటికీ నిరశన దీక్ష ప్రారంభించిన వారిలో ఇద్దరు శ్రీ అంజనప్ప శ్రీలక్ష్మప్ప (పి. యస్ పి శాసన సభ్యులు) తమ దీక్షను విరమించారు. తక్కిన నలుగురు మాత్రం ఇంకా ప్రాయోపవేశాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు.

నేపాల్ తటస్థ విధానం కొనసాగింపు

నూతన విదేశాంగమంత్రి ప్రకటన

ఖాట్మండూ, డిసెంబర్ 25 (పి.టి.ఐ)

నేపాల్ తటస్థవిధానాన్ని కొనసాగిస్తూ అన్ని దేశాలతోను ముఖ్యంగా పొరుగు రాజ్యాలతో స్నేహసంబంధాలు కలిగి ఉండగలదని, నూతన విదేశాంగ మంత్రి శ్రీ కీర్తిని నిధిస్తా నేడు పత్రికా విలేఖరులకు చెప్పారు.

భారత దేశంతో నేపాల్ మన్నిహిత సంబంధాలు కలిగి ఉండగలదని ఆయన పునరుద్ఘాటించారు.

శ్రీ నిధిస్తా విద్య, పబ్లిక్ వర్క్స్, రవాణా, కమ్యూనికేషన్లు శాఖలను కూడా నిర్వహిస్తున్నారు.

ఇంజనుతో గూడ్స్ ఢీకొని ఇద్దరు ఫైర్‌మన్లకు గాయాలు

ఆర్కోణం-రాయ్‌చూర్ సెక్షన్‌లో దుస్సంఘటన

గుంతకల్, డిసెంబర్ 25 (పి టి ఐ)

ఆర్కోణం-రాయ్‌చూర్ సెక్షన్‌లోని మమన్‌దారు స్టేషన్‌కు వస్తున్న ఒక గూడ్స్‌రైలు ఈ నెల 22 వ తేదీన ఇంజన్‌తో ఢీకొన్న ఫలితంగా ఇద్దరు ఫైర్‌మన్లు గాయపడ్డట్టు రైల్వే అధికారులు ప్రకటించారు. అందులో ఒకరి పరిస్థితి విషమైన గాయాలు తగిలాయి.

నాగార్జునసాగర్ కార్మికుల సమ్మె

హైదరాబాద్, డిసెంబర్ 25

నాగార్జునసాగర్ ప్రాజెక్టు పనివారు మొన్నటినుండి సమ్మె ప్రారంభించినట్లు కార్మికసంఘం అధ్యక్షులు శ్రీ జి. వెంకటస్వామి తెలిపారు.

సంఘ వ్యవస్థపై మత సంస్కరణల ప్రభావం

సర్దార్ పణిక్కర్ అభిప్రాయాలు

బొంబాయి డిసెంబర్ 25 (పి టి ఐ)

గత అర్ధశతాబ్దంలో హిందూ ధర్మంలో వచ్చిన అనేక విప్లవాలు భారత సామాజిక వ్యవస్థలో అనేక మౌలికమైన మార్పులకు కారణమైనాయని సర్దార్ కె. యం. పణిక్కర్ ఒక ప్రసంగంలో పేర్కొన్నారు

"భారతీయ సంస్కృతి పునరూపం—అభివృద్ధి మార్గాలు" అనే విషయంపై విద్యాభవన్ ఏర్పాటు చేసిన చర్చాగోష్ఠిలో కీర్తిశేషులైన సర్దార్ పణిక్కర్ చేయవలసి ఉండిన ప్రసంగాన్ని చదివి వినిపించారు.

హిందూ వారసత్వ చట్టంలోను, హిందూ వివాహాలచట్టంలోను వచ్చిన మార్పులు అంగీకారం తెలుపడానికి కనీసవయః పరిమితిని నిర్ణయించడం వల్లను భారతీయ సమాజంలో మహిళల స్థితిలో చాలావరకు మార్పులు వచ్చాయని శ్రీ పణిక్కర్ తమ ప్రసంగంలో పేర్కొన్నారు

దేశమంతటా వ్యాపించి ఉన్నదళిత జాతుల వారికి అందరితోపాటు సమాన హక్కుల అంగీకారం, అంటరానితనం నిర్మూలనోద్యమం మహాత్మాగాంధీ నిరంతరం పాటించిన అంశాలన్ని భారతీయ సాంస్కృతిక అభివృద్ధికి ప్రాతిపదికలై పాయనికూడా ఆయన అన్నారు

హిందూ జీవితంలో అంతర్భాగంగా తయారైన కులతత్వమే ప్రధాన సమస్యగా పరిణమించిందని. దాన్ని కూడా చట్టం ద్వారా నిర్మూలించడం జరిగిందని ఆయన అన్నారు. చిత్తశుద్ధి కన్నిటి ధార పరికట్టలేని ధర్మం, అవారలకు అన్నం పెట్టలేని ధర్మం సాకల్యం లేదని స్వామి వివేకానంద అన్నమాటలను సర్దార్ పణిక్కర్ తమ ప్రసంగంలో ఉదహరించారు.

భారత దేశంలో మనిషి సంస్కారం పై వ పాంథిక పరిణామాల ప్రభావం పడడ ఇతర సంస్కృతుల ప్రభావ ఫలితమేనని కూడా ఆయన అన్నారు.

తమను అధికులుగా భావించి ఇతరులను మ్లేచ్ఛులుగా పరిగణించే సంప్రదాయాన్ని గూర్చి కూడా ఆయన పేర్కొన్నారు

టాక్సీ ఛార్జీల చెల్లింపులో వివాద పరిష్కారాలకు నిబంధనల సవరణ

హైదరాబాద్, డిసెంబర్ 25 (ఎ ఎస్ ఎస్)

మోటారు బండ్లని బంధవలకు ప్రతిపాదించదలచిన సవరణ సమర్పించి, ఒక మోటారు టాక్సీ మీటరుపై పరిజ్ఞానము నిటారుగా నిలువలేట్టి వప్పుడు బాడుగను తీసుకోవటానికి డ్రైవరును ఎవ్వరిని నిరాకరించకూడదు.

కాని మరొక సవరణ యిలా వివరిస్తుంది "బాడుగ సందర్భంలో మోటారుటాక్సీ డ్రైవరువకు, ప్రయాణీకునకు వివాదం తటస్థించే యెడల వారిలో ఎవరైనను రెండవవారిని సమీపమందలి పోలీసు స్టేషన్‌కు రావలెనని కోరవచ్చును. అక్కడి స్టేషన్ అధికారి, పై వివాదము పామరవ్యయములో పరిష్కారము కాని పక్షంలో, ఉభయపార్టీల పేర్లు వారి చిరునామా, వారి వారి వాదములు సమోదు చేసుకొని, వాటిని తన నిర్ణయముతో పాటు ప్రాంతీయ ట్రాన్స్పోర్టు అథారిటి కార్యదర్శికి పంపుతారు.

కాంగోకు కొత్త సైనికదళం

బొంబాయి, డిసెంబర్ 25 (పి.టి.ఐ)

కాంగోలో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో పనిచేస్తున్న భారత సైనికదళం కాలపరిమితి ముగిసినందున, దానిస్థానే పని చేయడానికి మేజర్ బల్వంతసింగ్ ఆధిపత్యంలో 111 మంది సైనికులతో కూడినబృందం ఇవాళ మధ్యాహ్నం ఇక్కడినుండి కాంగోకు బయలుదేరుతుంది.

శిఖరాగ్రసభ ఏర్పాటుకై అరబ్ లీగ్‌కు ఈజిప్ట్ విజ్ఞప్తి

కైరో, డిసెంబర్ 25 (ఎ పి)

అరబ్ రాజ్యాల శిఖరాగ్ర సభకు సంబరుశావలసినదిగా కోరుతూ పద మూడు సభ్య దేశాలకూ ఆహ్వానాలు పంపవలసినదని అరబ్ లీగ్‌ను ఐక్యఅరబ్ రిపబ్లిక్ నిన్న అధికారికంగా కోరింది.

అరబ్ లీగ్ సహాయ ప్రధాన కార్యదర్శికి ఈజిప్ట్ విదేశాంగశాఖ అధిపతి సమర్పించిన లేఖను సభ్యదేశాల విదేశాంగ మంత్రులకు పంపినట్లు లీగ్ ప్రతినిధి తెలిపారు

శిఖరాగ్రసభ ఆశయం ఫలించడానికి తాను సిద్ధంగా ఉన్నదని ఐక్యఅరబ్ రిపబ్లిక్ ఈ లేఖలో పేర్కొన్నది.

విదేశీయులతో కలసి నివసించే పథకంపై నగరంలో చర్చాగోష్ఠి

హైదరాబాద్, డిసెంబర్ 25 (ఎ. ఎస్ ఎస్.)

విదేశీయులతో కలిసి నివసించే పథకాన్ని గురించి అఖిల భారతస్థాయిలో యిక్కడి విశ్వవిద్యాలయ ఆవరణలో స్థానిక ప్రతినిధులు, ప్రయోగ కార్యకర్తల చర్చాగోష్ఠి ఈ నెల 26 27,28 తేదీలలో జరుగుతుంది. దేశంలోని వివిధ ప్రాంతాలనుండి వచ్చే 30 మంది ప్రతినిధులు ఈ చర్చాగోష్ఠిలో పాల్గొంటారు ఈ ప్రయోగంలో అపక్షిగల వారందరూ యూనివర్సిటీ అర్థశాలలోనే గురువారం రాత్రి ఉదయం గం 9-30 లకు జరిగే ప్రారంభ సమావేశంలో పాల్గొనవచ్చునని, స్థానిక ప్రతినిధి శ్రీ రజ్యాని తెలుపుతున్నారు.

కాకతీయ వైద్యకళాశాల భవన నిర్మాణం

మొదటి అంతస్తు పూర్తి

చేయడానికి 10 లక్షలు మంజూరీ

వరంగల్, డిసెంబర్ 24

కాకతీయ వైద్యకళాశాల భవనాల మొదటి అంతస్తును పూర్తి చేయడానికి ప్రాంతీయ సంఘం 10 లక్షల రూపాయలు మంజూరు చేసినది శ్రీటి హయగ్రీవాచారి ఈ విషయాన్ని పత్రికా విలేకరులకు తెలుపుతూ వరంగల్‌లో మహాత్మాగాంధీ మెమోరియల్ హాస్పిటల్‌ను అభివృద్ధి చేయగలదని రాష్ట్రప్రభుత్వం చేసిన వాగ్దానాన్ని నెరవేర్చుకోవాలని విజ్ఞప్తి చేసారు

ప్రజోపయోగకరమైన పరిశ్రమగా సిమెంట్

హైదరాబాద్, డిసెంబర్ 25 ఎ ఎస్.ఎస్

పారిశ్రామిక వివాదముల చట్టం ఉద్దేశములు దృష్ట్యా ఆంధ్రప్రదేశ్‌లో సిమెంటు పరిశ్రమ డిసెంబర్ 21వ తేదీ నాటి నుండి మరి ఆరునెలల వరకు ప్రజోపయోగకర పరిశ్రమగా ప్రకటించారు

వచ్చేనెల 6, 7తేదీలలో శాసన సభాపతుల వార్షిక సమావేశం

న్యూఢిల్లీ, డిసెంబర్ 25 (పి.టి.ఐ)

శాసనసభాపతుల వార్షిక సమావేశం, లోక్ సభ స్పీకర్ సర్దార్ హుకుమ్ సింగ్ అధ్యక్షతను జనవరి 6,7 తేదీలలో పాట్నాలో జరుగుతుంది

సామాజిక రేడియో సెట్ల సరఫరాలో రాష్ట్రం పట్లచిన్న చూపు

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, డిసెంబర్ 24

సామాజిక రేడియో సెట్లను సరఫరా చేయటంలో ఆంధ్రప్రదేశ్‌ను కేంద్రం గత రెండు సంవత్సరాలనుంచి అలక్ష్యం చేస్తోంది

1962-63 సంవత్సరంలో వెయ్యి సెట్లను పెలకొల్పడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. కాని కేంద్ర ప్రభుత్వం దీనిని 900 కు తగ్గించింది అత్యవసర పరిస్థితిలో జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రంలో అవసరాల దృష్ట్యా 25 సెట్లను అక్కడకు తరలించింది. కేటాయింపులో మిగిలిన 875 సెట్లలోను కేంద్రం యింకా చాలా రేడియో సెట్లను సరఫరా చేయవలసివుంది.

1968-64 సంవత్సరంలో కూడా వెయ్యి రేడియో సెట్లను నెలకొల్పడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది కేంద్రం దీనిని మళ్ళీ 900 కు తగ్గించింది ఈ రోజువరకు కేంద్ర ప్రభుత్వం యీ సెట్లను సరఫరా చెయ్యలేదు.

ఈ సంవత్సరానికి కేటాయించిన 900 రేడియో సెట్లతో పాటు 4 వేల సెట్లను సరఫరా చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరికపట్టు తెలుస్తోంది

గుండెజబ్బు చికిత్సలో నిపుణులైన అమెరికా డాక్టర్ల భారత పర్యటన

వామింగ్‌టన్, డిసెంబర్ 25 (పి.టి.ఐ)

భారత-పాకిస్తాన్ దేశాలలో 15 రోజులపాటు ఉచిత వ్యాప్త పర్యటనకు ఐదుగురు అమెరికా గుండె జబ్బుల చికిత్సలో నిపుణులు యీనెల 26వ తేదీన యిక్కడ నుండి బయలుదేరుతారు.

గుండెజబ్బుల చికిత్సలో మాతన పద్ధతులపైన బొంబాయి, ఢిల్లీ, కరాచీ-ఢాకాలలో వారు ఉపన్యాసాలిస్తారు.

అమెరికా విదేశ వ్యవహారాల శాఖ యీ పర్యటనను ఏర్పాటు చేసింది.

రైళ్ళు ఢీకొని 32 మంది మృతి

విజయవాడ, డిసెంబర్ 24

హంగరీలో జోర్నాన్ వద్ద నేడు రెండు రైళ్ళు ఢీకొని 32 మంది మరణించారు, 36 గురు గాయపడ్డారు.

మోహన్‌లాల్ ప్రసంగంపై నివేదిక

ఈవరకే హోమ్‌శాఖకు అందచేసినట్టు వెల్లడి

చండీగఢ్, డిసెంబర్ 25

కొంతకాలంక్రితం తాను ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ, కొన్ని ప్రతిపాదనలను గురించి చేసిన వ్యాఖ్యలపై ఒక నివేదిక ఈవరకే హోమ్‌శాఖకు పంపానని, పంజాబ్ మంత్రి శ్రీ మోహన్‌లాల్ నిన్న ఇక్కడ అన్నారు.

శ్రీ వాజపేయి 'అమరణ నిరాహార దీక్ష' పూనవలసిన చేసిన ప్రకటనగురించి పత్రికా విలేకరులు ప్రశ్నించగా ఆయన పై విషయాన్ని తెలిపారు.

షమ్సుద్దీన్ జమ్మూ పయనం

న్యూఢిల్లీ, డిసెంబర్ 25 యు ఎస్.ఐ

కాశ్మీర్ ప్రధాని శ్రీ షమ్సుద్దీన్ నేడు ఇక్కడినుండి జమ్మూ వెళ్ళారు. ఇక్కడ ఉన్న మూడురోజులలో మూడు ప్రధాని, హోమ్‌మంత్రి, ప్లానింగ్ కమిషన్ వర్గాలతో ఆయన చర్చలు జరిపారు.

కాశ్మీర్ తృతీయ ప్రణాళికకు అదనంగా 70 లక్షల రూపాయలు కేటాయించడానికి ఆయన కేంద్రాన్ని ఒప్పించినట్టు తెలుస్తున్నది.

హోమ్‌మంత్రితో సమావేశమయ్యే నిమిత్తం ఈ నెల 27వ తేదీన ఆయన మళ్ళీ ఇక్కడకు వస్తారు.

జీపుక్రింద పడి బాలిక మృతి

ముక్‌పాల్, డిసెంబర్ 25

ఆర్మూరు తాలూకా బుస్సాపురం గ్రామంవద్ద ఈనెల 21వ తేదీనాడు 3 గంటలప్పుడు జీపు ఢీకొనగా ఒక బాలిక వెంటనే మరణించింది.

ఆర్మూర్ పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ సంఘటనా జరిపి 22వ తేదీనాడు బాలిక మృతదేహమును తీసుకు వెళ్ళారు.

అరేబియా సముద్రానికి అభిముఖంగా బొంబాయిలో బ్రహ్మాండమైన ఒక నూతన భవనం లేచింది. దాని పేరు 'యోగక్షేమ' - యోగక్షేమ మనగా సంస్కృతంలో శ్రేయస్సు అని అర్థము. ఎల్.ఐ.సి. నూతన కేంద్ర కార్యాలయానికి తగిన పేరు. 1963 డిశంబరు 26 తేదీ గురువారంనాడు ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ దీనికి ప్రారంభోత్సవం చేస్తారు. ఈ సమయంలో అంతటా ఎల్.ఐ.సి. పట్టాదారులు మా ఆనందంలో పాల్గొంటారనే ఆశిస్తాం. ఎందువల్లనంటే 'యోగక్షేమ' ఆరంతస్థుల సుందరమైన కట్టడమేకాదు— భారతదేశంలో జీవిత బీమా భవిష్యత్తును గురించిన కార్పొరేషనువిశ్వాస ప్రకటన. లక్షలాది ప్రజల భవిష్యత్తును కాపాడే సంస్థ స్థిరత్వానికి సాక్షి.

ఎల్.ఐ.సి.- ప్రగతి పథాన మీ సహవాసి



ఆకాశవాణి

శుక్రవారం 27-12-63

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసైకిళ్లు)

ఉ 6-30 సుప్రభాతం; కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని: సుప్రభాతము 7-05 మాతృభాష తెలుగులో వార్తలు 7-15 గాంధీమార్గము విజయవాడ నుండి 8లే) 7-30 ఎ శివ నటరాజన్: క్లారినెట్ 7-45 చేకి దావూద్: తబలా 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 దేశభక్తిగీతాలు 8-30 కె. ఎస్. ఆర్ కృష్ణశాస్త్రి 9-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి

మ: 11-40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడ నుండి 8లే) 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమము విజయవాడ నుండి 8లే 1-00 వనితా వాణి (విజయవాడ నుండి 8 లే) 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 హైదరాబాద్ బి వరె 2-10 ఉర్దూలో వార్తలు 2-20 హైదరాబాద్ బి వరె 2-30 ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రస్తుతాంశం 6-20 మరాటీ లోకులకు 7-00 తెలుగులో వార్తలు 7-15 గాంధివర్త్ (హిందీ) 7-30 హైదరాబాద్ బి వరె 8-00 ఆంగ్లంలో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 హైదరాబాద్ బి వరె 1-30 ఆంగ్లములో వార్తలు 10-35 హైదరాబాద్ బి వరె 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్-బి

కడప

252.1 మీ 1190 కిలోసైకిళ్లు

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసైకిళ్లు)

సా: 6-00 నుండి రా: 9-30 వరకు (హైదరాబాద్ మాత్రమే)

69.42 మీ 3255 కిలోసైకిళ్లు

ఉ 6-30 హైదరాబాద్ ఎ వరె 7-45 ప్రసార సమాప్తి.

60.02 మీ 4990 కిలోసైకిళ్లు

8-00 హైదరాబాద్ ఎ వరె 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ 7140 కిలోసైకిళ్లు

మ: 11-40 హైదరాబాద్ ఎ వరె 12-10 మారెళ్ల కేశవరావు వయొలిన్ 12-30 హైదరాబాద్ ఎ వరె 2-00 వాతావరణ సూచన, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసైకిళ్లు)

సా: 6-00 హైదరాబాద్ ఎ వరె 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 సంగీతోత్సవం (మద్రాసునుండి 8లే) 8-55 హైదరాబాద్ ఎ వరె 9.25 విరామ సంగీతం 9-30 సంగీతోత్సవం (మద్రాసునుండి 8లే) 11.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ

357.1 మీ (840 కిలోసైకిళ్లు)

ఉ 6-30 సుప్రభాతం 6-35 ప్రసార విశేషాలు 6-40 ఆంగ్లంలో వార్తలు 6-45 భక్తిరంజని (హైదరాబాద్ నుండి 8లే) 6-55 సూక్తిముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 గాంధీమార్గము 7-30 వి. లక్ష్మి 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 దేశభక్తి గీతాలు (హైదరాబాద్ నుండి 8లే) 8-30